




- పరస్పర ఆందోళనలకు దిగిన కాంగ్రెస్, బిజెపి పక్షాలు
- తోపులాటలో ఇద్దరు బిజెపి ఎంపిలకు గాయాలు
- ఇద్దరినీ చికిత్స కోసం అస్పత్రికి తరలింపు
- తమను కావాలనే అడ్డుకున్నారని రాహుల్ ఎదురుదాడి

## పార్లమెంట్ వద్ద గందరగోళ
# వాతావరణం

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్19 : పార్లమెం ట్ ప్రాంగణంలో గురువారం గం దరగోళ వాతావరణం నెలకొంది. పరస్పర తోపులాటల్లో బిజెపి ఎంపిలు ఇద్దరికి గాయాల య్యాయి. ఆయనను హుటాహు టిని ఆస్పత్రికి తరలించారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. అటు అంబేడ్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపిస్తూ అధికార పక్షం కూడా నిరసన చేపట్టారు. ఇరువర్గాల ఆందోళనలతో పార్లమెంట్ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

2వ పేజీలో...



## ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై
# సిట్ విచారణ

- అవినీతి అక్రమాలను వెలికి తీస్తామని వెల్లడి
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** ఔటర్ రింగు రోడ్డు టెండర్లపై విచారణకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఓఆర్ఆర్ పై విచారణ జరిపేందుకు సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. సభ్యుల ఆమోదంతో విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్ల లీజుపై విచారణకు సిట్ ఏర్పాటు చేస్తామని, త్వరలోనే విధివిధానాలు ప్రకటిస్తామని అన్నారు.

2వ పేజీలో...

# మన చరిత్ర
## వక్రీకరణ కు గురైంది

*-తెలంగాణ ఉద్యమంలో వారి పేర్లు చరిత్రలో ఉండాలి..*
*-కొత్త తరానికి తెలిసింది గూగుల్ మాత్రమే..*
*-పుస్తకాలతోనే కనుమరుగైన మన చరిత్ర తెలుస్తుంది..*



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19 :** తెలంగాణ చరిత్ర వక్రీకరణకు గురైందని, ఉద్యమంలో నవీదులైన వారి కంటే రాజకీయ ప్రయోజనం పొందిన వారికే ఎక్కువ పేరు ప్రాధాన్యత వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

2వ పేజీలో...



2వ పేజీలో...

## కెటీఆర్ మెడకు
# ఈ -కార్ రేసింగ్

- 55 కోట్ల అవినీతిపై ఎసిబి కేసు నమోదు
- ఎ1గా కెటీఆర్, ఎ2గా అర్వింద్ కుమార్ పేర్లు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19: ఎట్టకేలకు కెటీఆర్ మెడకు ఈ కార్ రేసింగ్ అవినీతి ఉచ్చు బిగుసుకుం టోంది. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేసిన కెటిఆర్‌పై కేసు నమోదు అయ్యింది. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై కేసు నమోదైంది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారంలో పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమ తి ఇవ్వడంతో తదుపరి చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది. అందులో భాగంగా ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాల్సిందిగా అవినీతి నిరోధక శాఖ(అనిశా)కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) శాంతికుమారి మంగళవారం లేఖ రాశారు. ఫార్ములా రేసు పూర్వాపరాలు, అనుమతి లేకుండానే హెచ్‌ఎండీఏ ఒప్పందం చేసుకోవడం, ఆర్‌బీఐ అనుమతి లేకుం డా రూ.46 కోట్ల మేర విదేశీ కరెన్సీ చెల్లించడం వంటి వ్యవ హారాలపై పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ఫిర్యాదు మేరకు ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందులో కేటీఆర్‌తోపాటు పురపాలకశాఖ అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను,..



2వ పేజీలో...

## కుల్గాంలో భారీ
# ఎన్‌కౌంటర్..

- ఐదుగురు ఉగ్రవాదుల హతం
- కుల్గాంలోని ఓ ఇంటిలో ఉగ్రవాదులు దాక్కున్నట్లు సమాచారం
- సంయుక్త ఆపరేషన్ నిర్వహించిన జమ్మూకశ్మీర్ పోలీసులు, భద్రతా బలగాలు
- ఈ ఏడాది జరిగిన రెండో అతి పెద్ద ఎన్‌కౌంటర్ ఇదే

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి పేరుతో కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకువస్తున్నది. ఈ నేపథ్యంలో భూ భారతి చట్టంపై వివిధ పత్రికల్లో ఫుల్ పేజీ ప్రకటనలు గుప్పించింది. దీనిపై బీఆర్ఎస్ పార్టీ సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇచ్చింది. శాసనసభ హక్కులను రక్షించాలని స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ శాసనసభా పక్షం కోరింది. డిసెంబర్ 19న (గురువారం) దినపత్రికల్లో చట్టానికి సంబంధించి ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చిందని, ఆమోదం పొందని బిల్లును చట్టంగా ప్రకటించడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో భారీ ప్రకటనల ద్వారా ప్రజలను ప్రభుత్వం తప్పుదోవ పట్టించిందని పేర్కొంది. శాసనసభలో చర్చ దశలో ఉన్న బిల్లును చట్టంగా పేర్కొనడంతో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 245 ప్రకారం సభా హక్కులకు హాని జరిగిందని తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త రెవెన్యూ చట్టం 'భూ భారతి'తో రెవెన్యూ రికార్డుల నిర్వహణలో అనేక మార్పులు జరగనున్నాయి.



2వ పేజీలో...

## భూ భారతి చట్టం ప్రకటనపై
# బీఆర్ఎస్ నోటీసులు



## ఆకుపచ్చ కండువాలతో
# అసెంబ్లీకి
## బీఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19 :** నిన్న ఆటో డ్రైవర్లకు మద్దతుగా ఖాళీ చొక్కాలతో అసెంబ్లీకి వెళ్లిన బీఆర్ఎస్ నేతలు గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆకుపచ్చ కండువాలతో అసెంబ్లీకి హాజరయ్యారు. రైతు సమస్యలపై మండలి, శాసన సభలో చర్చించాలంటూ బీఆర్ఎస్ పార్టీ వాయిదా తీర్మానం ఇచ్చింది. రాష్ట్రంలో రైతులకు పంట పెట్టుబడి సహాయం అందక, రుణమాఫీ కాక, అన్ని పంటలకు బోనస్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఈ యాసంగికి వానాకాలంతో కలిపి ఎకరాకు రూ.15 వేల చొప్పున పెట్టుబడి సహాయం అందించాలి. రూ.2 లక్షల వరకు రైతులందరికి రుణమాఫీ చేయాలని, అన్ని పంటలకు వెంటనే బోనస్ చెల్లించాలని కోరింది. ఈ నేపథ్యంలో రైతులకు మద్దతుగా శాసన మండలి సభ్యులు, ఎమ్మెల్యేలు ఆకుపచ్చ కండువాలతో సమావేశాలకు హాజరయ్యారు. కాగా, బీఆర్ఎస్ నేతలు రోజుకో సమస్యతో శాసనసభకు వస్తున్నారు.



## మరోమారు
# హైడ్రా
# దూకుడు

అల్కాపురి టౌన్‌షిప్‌లో అక్రమ షెట్టర్ల కూల్చివేత



- బలగం సినిమాతో గుర్తింపు పొందిన జానపద కళాకారుడు మొగిలయ్య
- కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మొగిలయ్య
- వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత

## 'బలగం' మొగిలయ్య
# ఇకలేరు

**వరంగల్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** 'బలగం' సినిమాతో గుర్తింపు పొందిన జానపద కళాకారుడు మొగిలయ్య కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మొగిలియ్య.. వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.

2వ పేజీలో...




ఇందులో భాజపాకు చెందిన ఇద్దరు ఎంపీలు తీవ్రంగా గాయపడ్డారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తోయడం వల్లే వీరు గాయపడ్డారని భాజపా ఆరోపిస్తోంది. పార్లమెంట్‌లోని మకరద్వారం వద్ద ఉన్న గోడ ఎక్కి ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు ప్లకార్డులు చూపిస్తూ ఆందోళన చేపట్టారు.అదే సమయంలో అక్కడకు ఎన్డీయే కూటమి ఎంపీలు వచ్చారు. వీరిని లోపలికి వెళ్లకుండా విపక్ష నేతలు అడ్డుకున్నారని భాజపా ఆరోపించింది. ఈ క్రమంలోనే కొంత గందరగోళం చోటుచేసుకుని భాజపా ఎంపీలు ముకేశ్ రాజ్‌పుత్, ప్రతాప్ చంద్ర సారంగి కిందపడి గాయపడ్డారు. వీరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్‌కు ఐసీయూలో చికిత్స అందించారు. మరో ఎంపీ ఆసుపత్రికి తీసుకెళ్లే సమయంలో ఎంపీ ప్రతాప్ సారంగి మీడియాతో మాట్లాడుతూ.. 'నేను మెట్ల వద్ద నిల్చొని ఉండగా.. రాహుల్ గాంధీ ఓ ఎంపీని నెట్టేశారు. ఆయన వచ్చి నాపై పడటంతో నేను కిందపడ్డాను' అని ఆరోపించారు. ఈ ఘటన నేపథ్యంలో రాహుల్ గాంధీపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని భాజపా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'జరిగిందంతా మీ కెమెరాల్లో కనబడి ఉండొచ్చు. నేను పార్లమెంట్ లోపలికి వెళుతుండగా భాజపా ఎంపీలు నన్ను అడ్డుకొనే ప్రయత్నం చేశారు. తోసేశారు. బెదిరించారు. మల్లికార్జున్ ఖర్గేను కూడా నెట్టేశారు. మాకు లోపలికి వెళ్లే హక్కు ఉంది. కానీ, వారు అడ్డుకుంటున్నారు. ఇక్కడ ప్రధాన సమస్య ఏంటంటే.. రాజ్యాంగంపై వారు దాడి చేస్తున్నారు. అంబేడ్కర్‌ను అవమానించారు' అని రాహుల్ దుయ్యబట్టారు. భాజపా ఎంపీలే తమను అడ్డుకున్నారని ఆరోపిస్తూ అందుకు సంబంధించిన వీడియోను కాంగెస్ 'ఎక్స్'లో షేర్ చేసింది. అంతేగాక, ప్రస్తుత వ్యవహారంపై స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ రాశారు. 'ఆందోళన సమయంలో భాజపా ఎంపీలు నన్ను నెట్టేశారు. దాంతో నా మోకాలికి గాయమైంది' అని తెలిపారు. తోపులాట ఘటనపై విచారణ జరపాలని లేఖలో పేర్కొన్నారు. ఈ పరిణామాల వేళ పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడ్డాయి.

రావు కోరడం అభినందనీయమని అన్నారు. ఓఆర్ఆర్ టెండర్లను ఎన్నికలకు హడావిడిగా, అప్పణంగా తక్కువ కట్టబెట్టారని విమర్శించారు. రూల్స్ లేకుండా హడావిడిగా అప్పనంగా ఎవరికో కట్టబెట్టారని, దేశం విడిచి పారిపోవాలనే ఓఆర్ఆర్ టెండర్లను అమ్ముకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో ఎన్నికల ముందు చేసిన ఆరోపణలకు అనుగుణంగా ఓఆర్ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మించారు. దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల ఓఆర్ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించబోతున్నారని తెలిసి.. అమ్మేసుకున్నారని ఆరోపించారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే ఓఆర్ఆర్ ఆస్తులను గత ప్రభుత్వాధినేతలు అమ్మేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హరీశ్‌రావు విచారణ కోరారు.. ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేయిస్తామన్నారు. ఆర్ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించడంపై హరీశ్‌రావు స్పందించారు. ఓఆర్ఆర్ టెండర్‌పై తాను విచారణ కోరలేదన్నారు. అయినా కూడా విచారణను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ముందు టెండర్ రద్దు చేసి విచారణకు ఆదేశించాలని కోరారు.

# మరోమారు హైడ్రా దూకుడు

**మొదటిపేజీ తరువాయి...**

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా మణికొండ మున్సిపాలిటీలో దూకుడు పెంచింది. హైదరాబాద్ మణికొండలోని అల్కాపురి టౌన్‌షిప్‌లో హైడ్రా చర్యలు చేపట్టింది. మార్నింగ్ రాగా అపార్టుమెంట్‌లో నిబంధనలకు విరుద్ధంగా షట్టర్లు వేసి దుకాణాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు షట్టర్లను తొలగించారు. దీంతో హైడ్రా, పోలీసులను మార్నింగ్ రాగా అపార్టుమెంట్ వాసులు అడ్డుకున్నారు.గత నెల 27న మణికొండ మున్సిపల్ అధికారులు ఇక్కడి వారికి నోటీసులు ఇచ్చారు. 7 రోజుల్లో షట్టర్లు తొలగించాలని అందులో పేర్కొన్నారు. నోటీసులకు స్పందించక పోవడంతో తాజాగా గురువారం షట్టర్లను తొలగించారు. ఇందుకు హైడ్రా సాయం తీసుకున్నారు. అల్కాపురి కాలనీ లోని ఓ అపార్ట్‌మెంట్‌లో కమర్షియల్ షెట్టర్స్ ను అధికారులు తొలగించారు . రెసిడెన్షియల్‌గా అనుమతులు తీసుకుని కమర్షియల్‌గా వ్యాపార సముదాయాలు నడిపిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో గత వారం హైడ్రా కమిషనర్ రంగనాథన్ అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ అదేశాల మేరకు అక్రమంగా నడుస్తున్న వ్యాపార సముదాయాలను గురువారం తొలగించారు. ఈ క్రమంలో అధికారులకు వ్యాపారస్తులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మణికొండ మునిసిపాలిటీకి లక్షల రూపాయలు కమర్షియల్ ట్యాక్స్ చెల్లించామని, ఎలా కూల్చివేస్తారంటూ వ్యాపారుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ బాడా వ్యక్తి ఒత్తిడి మేరకు కూల్చివేతలు చేసారంటూ వ్యాపారుల ఆందోళన చేపట్టారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టారంటూ వ్యాపారులు మండిపడ్డారు. అల్కాపురి కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో అధికారులు కమర్షియల్ షెట్టర్స్ తొలగింపుపై హైడ్రా కమిషనర్ రంగనాథన్ స్పందించారు... వ్యాపారస్తులు హైడ్రా కమిషనర్‌పై చేస్తున్న వాఖ్యలను ఖండించారు. పనికి మాలిన మాటలను వాస్తవాలు చేసే ప్రయత్నం చేస్తున్నారని, వీటన్నింటి వెనుక స్థానిక బిల్డర్ ఉన్నారని అన్నారు. మేము వివరంగా పత్రికా ప్రకటనను విడుదల చేస్తామని రంగనాథ్ స్పష్టం చేశారు.

# కెటిఆర్ మెడకు ఈ -కార్ రేసింగ్

**మొదటిపేజీ తరువాయి...**

చీఫ్ ఇంజినీర్‌ను బాధ్యులుగా పేర్కొన్నారు. అధికారులపై విచారణకు ప్రభుత్వం ఇంతకుముందే అనుమతి ఇచ్చింది. కేటీఆర్‌పై కేసు నమోదుకు గవర్నర్ నుంచి అనుమతి కోరగా, సుమారు నెల రోజుల తర్వాత ఇటీవల అనుమతి లభించింది. దీంతో ఏసీబీ విచారణ వేగవంతం చేసింది. ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఎస్ నెక్స్ట్ జెన్, పురపాలకశాఖల మధ్య 9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్‌లు నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నె÷-లకెస్‌రోడ్డులో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు. 'అప్పటి మంత్రి కేటీఆర్ ఆమోదంతోనే ఒప్పందం కుదిరింది. శాఖాధిపతిగా ఎంవోయూ చేశా' అని ఒప్పందంపై ఐఏఎస్ అర్వింద్ కుమార్ సీఎస్‌కు సమాధానమిచ్చారు. ఈ రేసు నిర్వహించిన విదేశీ సంస్థకు హెచ్ఎండీఏ బోర్డు, ఆర్థిక శాఖ, ఆర్బీఐల అనుమతి తీసుకోకుండానే నేరుగా రూ.55 కోట్లు చెల్లించడం వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా రూ.46 కోట్ల వరకు డాలర్ల రూపంలో చెల్లించారనేది ప్రధాన అభియోగం. వీటన్నింటిపైనా అనిశా దర్యాప్తు చేయనుంది. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నట్లు భావించిన, అనుమానించిన వారందరికీ ఏసీబీ నోటీసులు ఇవ్వనుంది. వారిని విచారించి, వాంగ్మూలాలను నమోదు చేస్తుంది. అధికార దుర్వినియోగం జరిగినట్లు తేలితే సంబంధిత ఆధారాలను సేకరిస్తుంది. ముఖ్యంగా ఇందులో నిధుల మళ్లింపు కోణం ఏమైనా ఉందా...? అనే అంశంపై ఏసిబి ఎక్కువ దృష్టి సారించనుంది. ఫార్ములా సంస్థకు చెల్లించిన రూ.55 కోట్లు ఎక్కడెక్కడి నుంచి చివరికి ఎవరి ఖాతాలోకి వెళ్లాయనే కోణంలోనూ పరిశీలించే అవకాశముంది. ఫార్ములా-ఈ రేస్ నిర్వహించిన సంస్థలకు సైతం నోటీసులు జారీ చేయడానికి అవకాశముంది. అధికార దుర్వినియోగంపై ప్రాథమిక ఆధారాలు లభిస్తే... అందుకు బాధ్యులైన వారి అరెస్టు తప్పకపోవచ్చు. అదే జరిగితే మున్ముందు ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారం సంచలనాత్మకంగా మారుతుందని భావిస్తున్నారు. 2023, ఫిబ్రవరి 11న ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హుస్సేన్ సాగర్ చుట్టూ దాదాపు 2.8 కిలోమీటర్ల ఈ కార్ రేసింగ్ పెట్టింది. అయితే ఈ కార్ రేసింగ్ వ్యవహారినికి సంబంధించి దాదాపు రూ.55 కోట్ల వరకు ఆర్థిక శాఖ అనుమతి లేకుండా సంబంధిత డిపార్ట్‌మెంట్ అనుమతి లేకుండానే విదేశీ కంపెనీకి నిధులు విడుదలయ్యాయి. అయితే రూ.55 కోట్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని, నిధుల దుర్వినియోగం జరిగాయని ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. ఈ నిధుల గోల్‌మాల్‌పై విచారణకు సర్కార్ ఆదేశించింది. ఆర్థికశాఖ అనుమతులకు సంబంధించి ఎక్కడా రికార్డ్స్‌లో లేకపోవడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. విదేశీ కంపెనీలకు ఇంత భారీ మొత్తాన్ని ఎలాంటి అనుమతులు లేకండా ఏ విధంగా అప్పగించారని దానిపై స్పష్టత లేకుండాపోయింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

# భూ భారతి చట్టం ప్రకటనపై బీఆర్ఎస్ నోటీసులు

**మొదటిపేజీ తరువాయి...**

రాష్ట్రంలోని ప్రతి భూ కమతానికి ఆధార్ తరహాలో 'భూదార్' నంబర్‌ను కేటాయించనున్నారు. ఇకపై భూ క్రయవిక్రయాలు జరిపే సమయంలో ముందుగా ఆ భూమిని సర్వే చేయించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ధరణి పోర్టల్‌లో అందుబాటులో ఉన్న 'ఇన్‌స్టెంట్ మ్యుటేషన్'ను కొ త్త చట్టంలోనూ కొనసాగించారు. క్రయవిక్రయాల సమయంలో రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక మ్యుటేషన్ కూడా పూర్తవుతుంది. కానీ, వారసత్వంగా జరిగే భూముల బదిలీ (ఫౌతీ)లో కొత్త నిబంధన తీసుకొచ్చారు. తాసిల్దార్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ జరిగినా.. మ్యుటేషన్ చేసే అధికారాన్ని మాత్రం ఆర్డీవోకు అప్పగించారు. నిర్ణీత కాలంపాటు (30 రోజులు) మ్యుటేషన్ చేయకుండా నిలిపివేస్తారు. ఆలోగా ఆ భూమి పై ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే ప్రక్రియ పూర్తి చేస్తారు. కోర్టు ద్వారా వచ్చే, ఓఆర్సీ, 38-ఈ తదితర మొత్తం 14 రకాల భూమి హకులపై మ్యుటేషన్ అధికారాలను ఆర్డీవోకు కట్టబెట్టారు. ఇప్పటివరకు ధరణి పోర్టల్‌లో మొత్తం 33 మాడ్యూళ్లు ఉండగా.. భూభారతిలో వాటిని 6కు తగ్గించనున్నారు. భూమి పట్టాలో కేవలం రైతు పేరు మాత్రమే ఉండగా.. ఇకపై అనుభవదారు కాలమ్ సహా మొత్తం 11 కాలమ్‌లు ఉంటాయి. పార్ట్-బీ కేసులు పరిష్కారమైనవారి వివరాలను భూ రికార్డుల్లో ఎక్కించి, పాస్ బుక్ ఇచ్చేలా మార్పులు చేశారు. తాసిల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్లకు అధికారం ఇచ్చారు. సాదాబైనామాల క్రమబద్ధీకరణ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. గ్రామ కంఠం, ఆబాదీలకు హకుల రికార్డును రూపొందిస్తుంది. 2014 వరకు సబ్ రిజిస్ట్రార్ల వద్ద రికార్డుల్లో ఉన్న 'ప్రభుత్వ భూముల' వివరాలను ప్రస్తుతం ధరణిలో ఉన్న డాటాతో సరిపోల్చనున్నట్లు ప్రభుత్వం చెప్తున్నది. ఆయా సర్వే నంబర్లలోని భూములన్నింటినీ ప్రభుత్వ భూములుగా పరిగణించి నిషేధిత జాబితాలో చేర్చుతామని తెలిపింది. దీంతో 2014కు ముందు పొరపాటున ప్రభుత్వ భూమిగా నమోదై.. 2014 తర్వాత వివాదం ముగిసి, పట్టాభూమిగా మారిన భూములన్నీ ఇప్పుడు మళ్లీ నిషేధిత జాబితాలోకి చేరనున్నాయి. కొత్త రెవెన్యూ చట్టానికి సంబంధించిన నియమ నిబంధనలను 3 నెలల్లో తీసుకురానున్నారు.

# మన చరిత్ర వక్రీకరణ కు గుర్తైంది



**మొదటిపేజీ తరువాయి...**

గురువారం హైదరాబాద్ లో బుక్ ఫెయిర్ లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు పొన్న ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కోదండరాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ తమ కలం, గళం ద్వారా సమాజానికి చైతన్యాన్ని అందించడంతో పాటు ప్రజా పోరాటాలు చేసిన కవులు, కళాకారుల పేర్లు బుక్ ఫెయిర్ వేదికలకు పెట్టడం ద్వారా వారిని మనం గౌరవించినట్లు అవుతుందని, సాయుధ రైతాంగ పోరాటం, తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంలో కూడా చరిత కొంత వక్రీకరణకు గురైందనీ, తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన వారి పేర్లు చరిత్రలో నిలిచిపోవాలని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తెలంగాణ బిల్లు పెట్టినప్పుడు పోరాటంలో అమరులైన వారి కంటే, రాజకీయ ప్రయోజనం పొందిన వారికే ఎక్కువ పేరు ప్రాధాన్యత వచ్చిందని, రాజకీయంగా చాలామంది ఎదిగారని ఆయన అన్నారు. బుక్ ఫెయిర్ ను నిర్వహించడం ద్వారా రాబోవు తరానికి స్ఫూర్తిని స్ఫూర్తినిస్తుందని పుస్తకాలతోటే మనం చరిత్రను తెలుసుకోవచ్చని, పుస్తకం అంటే ఎక్కువ పేజీలు కాదని, అందులో నీ జ్ఞానాన్ని మనం నేర్చుకొని ఇతరులకు అందివ్వడంలో ప్రధాన భూమిక పోషిస్తుందని, సామాజిక చైతన్యం, సమాజంలో వచ్చే మార్పుల పై చర్చించడానికి బుక్ ఫెయిర్ మంచి వేదిక గా ఉంటుందని, కొత్త తరానికి తెలిసింది గూగుల్ మాత్రమేనని, చరిత్రకారులు రాసిన పుస్తకాలు చదవడం ద్వారా చరిత్రలో కనుమరుగైన మన చరిత్ర తెలుస్తుందని, పోరాడి అమరులైన వారి గురించి చరిత్ర కారులు రాస్తేనే రాబోవు కాలంలో తెలుస్తుందని, కొద్దిమంది తమకనుకూలంగా రాయించుకున్న చరిత్ర నే అసలైన చరిత్ర అని గత పదేళ్ల నుంచి కొందరు ప్రచారం చేయించుకుంటునరని ఇది ఎంతవరకు సమంజసమని అన్నారు. చరిత్రకారులను గుర్తించుకోవడం కోసమే తెలుగు యూనివర్సిటీ కి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకున్నాం..కాళోజీ, దాశరథి లాంటి కవులెందరో తెలంగాణ తొలి ఉద్యమానికి స్ఫూర్తి ఇచ్చారని, అందె శ్రీ, గూడ అంజయ్య, గద్దర్ లాంటి వారు మలి తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ఇచ్చారు.. నిజమైన చరిత్రను తెలియజేయడానికి ఏర్పాటైన పుస్తక ప్రదర్శనకు రాష్ట్ర ప్రభుత్వం సముచిత గౌరవం ఇస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు.

# 'బలగం' మొగిలయ్య ఇకలేరు

**మొదటిపేజీ తరువాయి...**



కొన్ని రోజులుగా ఆయన గుండె, కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. దాంతో మొగిలయ్య చికిత్స కోసం నటుడు చిరంజీవి, 'బలగం' మూవీ దర్శకుడు వేణు చేయూత అందించారు. ఇటీవల ఆయన ఆరోగ్యం మరింత క్షీణించడంతో కుటుంబ సభ్యులు వరంగల్‌లోని సంరక్ష ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈరోజు కన్నుమూశారు. కాగా, 'బలగం' సినిమాలో క్లైమాక్స్‌లో వచ్చే భావోద్వేగభరితమైన పాటను ఆలపించి మొగిలయ్య ప్రేక్షకుల నీరాజనాలు అందుకున్నారు. గ్రామీణ నేపథ్యంలో వచ్చిన ఈ మూవీ ఘన విజయం సాధించడంతో మొగిలయ్యకు మంచి గుర్తింపు వచ్చింది.

# కుల్గాంలో భారీ ఎన్‌కౌంటర్..

**మొదటిపేజీ తరువాయి...**

కుల్గాం: జమ్మూకశ్మీర్‌లోని కుల్గాంలో ఈ ఉదయం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ఉగ్రవాదుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్న అనంతరం వారిని గుర్తిస్తామని ఆర్మీ అధికారులు తెలిపారు. దక్షిణ కశ్మీర్‌లోని కుల్గాంలోని ఓ ఇంట్లో నలుగురైదుగురు ఉగ్రవాదులు తలదాచుకున్నట్టు సమాచారం అందుకున్న జమ్మూకశ్మీర్ పోలీసులు, ఆర్మీ అధికారులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించారు. ఉగ్రవాదులు తలదాచుకున్న ఇంటిని భద్రతా బలగాలు చుట్టుముట్టడాన్ని గ్రహించిన తీవ్రవాదులు బయటకు వచ్చి విచక్షణ రహితంగా కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది ఎదురుకాల్పులు ప్రారంభించారు. కాల్పులు ఆగిన తర్వాత చూస్తే ఐదుగురు ఉగ్రవాదుల మృతదేహాలు కనిపించాయి. ఈ ఏడాది కుల్గాంలో జరిగిన రెండో అతిపెద్ద ఎన్‌కౌంటర్ ఇదేనని అధికారులు తెలిపారు. జులై 8న ఇక్కడ జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో ఆరుగురు మిలిటెంట్లు హతమవగా ఇద్దరు సైనికులు అమరులయ్యారు.

# వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్19:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. సభ కార్యకలాపాలపై సభ్యులకు సరిగ్గా సమాచారం ఇవ్వట్లేదని విపక్షాలు అసహనం వ్యక్తం చేశాయి. శాసనసభ నడుపుతున్న తీరుపై విపక్షాలు ఆక్షేపించాయి. సమాచారం లేకుండా ఆర్థిక పరిస్థితిపై చర్చ పెట్టారని విమర్శించాయి. శాసనసభ నిబంధనల ప్రకారం సభ నిర్వహించాలని ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్.. స్పీకర్ దృష్టికి తెచ్చారు. శాసనసభ నడిపే తీరు ఇది కాదని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సభ్యులకు సమాచారం లేకుండా ఎలా మాట్లాడతారని భాజపా పక్షనేత మహేశ్వర్‌రెడ్డి స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో విపక్ష, అధికార సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి.. సభలో గందరగోళం నెలకొంది. విపక్ష సభ్యుల విమర్శలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. సభ నిర్వహణలో కొంత సమాచార లోపం జరిగింది... దీనికే స్పీకర్ సారీ చెబుతారా? అని మండిపడ్డారు.

కమలదళం ఉంది. బీజేపీకి సైద్ధాంతిక మాతృసంస్థ 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కూడా రంగంలోకి దిగి బీజేపీ గెలుపు కోసం వ్యూహాలు అమలు చేస్తోంది. వరుసగా రెండు పర్యాయాలు గెలిచి అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ను ఈ సారి ఎలాగైనా నిలువరించాలి ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో పార్టీ ఓటుబ్యాంకును కాపాడుకోవడంతో పాటు సామాజిక సమీకరణాలు, భావోద్వేగ అంశాలను తెరపైకి తెస్తోంది.మరోవైపు బీజేపీ, దాని అనుబంధ సంఘాలు, సంఘ్ పరివార్ ఢిల్లీలోని ప్రతి ఇంటినీ చుట్టేసే ప్రయత్నాలు చేస్తున్నాయి. తాజాగా జరిగిన 4 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో హర్యానా, మహారాష్ట్రలో అనూహ్య విజయం సాధించిన కమలదళం ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలుపొంది దశాబ్దాలుగా అందకుండా పోతున్న అధికార పీఠాన్ని కైవసం చేసుకోవాలని చూస్తోంది. ఎన్నికల తేదీలు ఇంకా ప్రకటించక ముందే అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన ప్రాథమిక కసరత్తు ఇప్పటికే పూర్తిచేసింది. త్వరలోనే మొత్తం 70 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది.ఏ పార్టీకైనా తమ సొంత బలానికి తోడు అభ్యర్థుల బలం కూడా తోడైతేనే విజయం వరిస్తుంది. అందుకే అన్ని రాజకీయ పార్టీలు బలమైన అభ్యర్థుల కోసం గాలం వేస్తుంటాయి. ఈ క్రమంలోనే పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల విషయంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల ఎంపికపై తీవ్ర కసరత్తు చేసింది. క్షేత్రస్థాయిలో బలమైన ముద్ర, ఓటర్లలో ఆదరణ కలిగిన నేతలకు టికెట్ ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిసింది. అలాగే వరుసగా 2 పర్యాయాలు ఓడిపోయిన నేతలకు ఈసారి టికెట్ ఇవ్వడం లేదు. మరోవైపు మీనాక్షి లేఖి, పర్వేశ్ వర్మ, రమేశ్ బిధూరి వంటి నగరవ్యాప్త ప్రభావం కలిగిన సీనియర్ నేతలను ఆమ్ ఆద్మీ పార్టీ (ంంఖ)కి వ్యతిరేకంగా ఎన్నికల వాతావరణాన్ని తయారుచేయగలరని అధినాయకత్వం భావిస్తోంది. ఎన్నికల ప్రచారంలో వారికి కీలక బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నాయి. వారితో పాటు ఆమ్ ఆద్మీ పార్టీని వీడి బీజేపీలో చేరిన రాష్ట్ర మాజీ మంత్రి కైలాష్ గెహ్లోట్‌కు జాట్ సామాజికవర్గంలో గట్టి పట్టుంది. ఆయనను నజఫ్‌గఢ్ నుంచి బరిలోకి దించే అవకాశాలున్నాయి. మాజీ ముఖ్యమంత్రి మదన్‌లాల్ ఖురానా కుమారుడు హరీష్ ఖురానాను మోతీనగర్ నుంచి పోటీ చేయించవచ్చు.మొత్తం 70 అసెంబ్లీ స్థానాల్లో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడంతో పాటు కొత్త ముఖాలను పరిచయం చేయడం కోసం సగం స్థానాలను కొత్తవారికి కేటాయించనున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అంటే కనీసం 35 స్థానాల్లో కొత్త అభ్యర్థులు బరిలోకి దిగే అవకాశాలున్నాయి. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో "చావో రేవో" అన్నట్టుగా శ్రమించిన కమలదళం.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను అంతకంటే సీరియస్‌గా తీసుకుని పోరాడాలని చూస్తోంది.ఢిల్లీలో భారతీయ జనతా పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో 30 శాతాన్ని మించిన ఓటుబ్యాంకు ప్రతిసారీ ఉంటోంది. నగరంలోని వ్యాపారవర్గాలు బీజేపీకి ఎల్లవేళలా మద్ధతుగా నిలుస్తున్నారు. వారితో పాటు విద్యాధిక వర్గాలు, కొన్ని సామాజికవర్గాలు బీజేపీకి బలమైన ఓటుబ్యాంకుగా నిలిచాయి. అయితే ప్రత్యర్థి ఆమ్ ఆద్మీ పార్టీ ఏకంగా 50 శాతాన్ని మించి ఓటుబ్యాంకు కైవసం చేసుకుంటున్నప్పుడు ఈ బలం సరిపోదు. అందుకే ఈసారి ఓటుబ్యాంకును విస్తరించుకోవడంపై కమలనాథులు దృష్టి పెట్టారు. తమ ఓటుబ్యాంకు చేజారకుండా కాపాడుకోవడం ఒకెత్తయితే.. కొత్త ఓటుబ్యాంకును సృష్టించుకోవడం మరో ఎత్తు. కొత్త ఓటుబ్యాంకు తయారు చేసుకోవాలి అంటే ప్రత్యర్థి ఓటుబ్యాంకును చెదరగొట్టి తమవైపు ఆకట్టుకోవాలి.ఢిల్లీలోని మురికివాడల్లో నివసించే పేద, నిరుపేద ఓటర్లు ఆమ్ ఆద్మీ పార్టీ (కు బలమైన ఓటు బ్యాంకుగా ఉన్నారు. ఈ క్రమంలో ఢిల్లీలోని 1,194 బస్తీలు, మురికివాడల్లో రాత్రి పూట పార్టీ నేతలు గడిపేలా కార్యక్రమాలు రూపొందించారు. ఇప్పటికే పలువురు నేతలు బస్తీ నిద్రలు చేస్తున్నారు. తద్వారా బస్తీ ప్రజల సమస్యలు తెలుసుకుని, వారికి భరోసా కల్పించవచ్చని భావిస్తున్నారు. ఉచిత పథకాలకు ఆకర్షితులై ఆమ్ ఆద్మీ పార్టీకి ఓటేస్తున్నవారిలో ఇలాంటి బస్తీ ఓటర్లే ఎక్కువ సంఖ్యలో ఉన్నారని పార్టీ నాయకత్వం గ్రహించింది. అందుకే బస్తీ ఓటర్లను లక్ష్యంగా చేసుకుని వివిధ రకాల ప్రచార కార్యక్రమాలను రూపొందించుకుంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరించి చెప్పడంతో పాటు వారి అవసరాలకు తగ్గ హామీలను మేనిఫెస్టోలో చేర్చేందుకు ప్రయత్నిస్తోంది.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ హర్యానా, మహారాష్ట్రలో మాదిరిగా తెరవెనుక అనేక వ్యూహాలను అమలు చేస్తోంది. ఆరెస్సెస్ జాయింట్ జనరల్ సెక్రటరీ అరుణ్ కుమార్ ఢిల్లీలోనే మకాం పెట్టి అనేక సమావేశాలు నిర్వహించారు. బీజేపీ ? ఆరెస్సెస్ మధ్య మెరుగైన సమన్వయం కోసం ప్రయత్నిస్తున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ స్థాయికి తగ్గ నేత ప్రస్తుతం ఢిల్లీ బీజేపీలో లేరని ఆరెస్సెస్‌కు కూడా తెలుసు. అయితే వరుసగా పదేళ్లు అధికారంలో ఉన్న ఆప్ సర్కారుపై ప్రజల్లో ఏర్పడ్డ వ్యతిరేకతను కేజ్రీవాల్‌పై అస్త్రంగా మలచుకోవాలని చూస్తోంది.ప్రజలకు పరిమిత యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఉచిత నల్లా నీరు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ప్రజాకర్షక ఉచిత పథకాలతో ఓటర్లను ఆకట్టుకుంటూ రెండు పర్యాయాలు అధికారం సాధించిన ఆమ్ ఆద్మీ పార్టీ, రోడ్లు, మురుగునీటి నిర్వహణ, తాగునీటి సరఫరా విషయంలో విమర్శలు ఎదుర్కొంటోంది. ఢిల్లీ మద్యం పాలసీ అక్రమాల కేసు ద్వారా కేజ్రీవాల్‌పై ఇంతకాలం ఉన్న 'నీతి-నిజాయితీ' ముద్ర కూడా చెరిగిపోయింది.కాంగ్రెస్ పార్టీ సైతం పునర్ వైభవం కోసం శ్రమిస్తోంది. ఢిల్లీలో ఆప్ ఎదుగుదల కాంగ్రెస్ పార్టీనే తీవ్రంగా దెబ్బతీసింది. ఆ పార్టీ ఓటుబ్యాంకు పూర్తిగా చెల్లాచెదురైపోయింది. ఈ సారి కాంగ్రెస్ పార్టీ ఆప్‌తో కలిసి పోటీ చేయడం లేదు. తద్వారా మైనారిటీలు, మరికొన్ని వర్గాల ఓట్లను కాంగ్రెస్ చీల్చడం కూడా బీజేపీకి కలిసొచ్చే అవకాశం ఉంది. వీటన్నింటినీ సద్వినియోగం చేసుకుంటే అధికారం చేజిక్కించుకోవడం కష్టమేమమీ కాదని కమలదళం అంచనా వేస్తోంది.




**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )**అంతర్జాతీయ మానవ సంఘీభావ దినోత్సవాన్ని డిసెంబర్ 20న నిర్వహించబడుతున్నది , ఇది ఐక్యరాజ్యసమితి మరియు దాని సభ్య దేశాల అంతర్జాతీయ వార్షిక ఐక్యత దినం. పేదరికాన్ని తగ్గించడానికి ప్రపంచ లక్ష్యాలు,కార్యక్రమాల గురించి సభ్య దేశాలకు అవగాహన కల్పించడం మరియు ప్రపంచవ్యాప్తంగా స్వతంత్ర దేశాల పేదరిక తగ్గింపు వ్యూహాలను రూపొందించడం భాగస్వామ్యం చేయడం ద్వారా సంఘీభావం యొక్క సార్వత్రిక విలువను గుర్తించడం దీని ప్రధాన లక్ష్యం . అంతర్జాతీయ మానవ సంఘీభావ దినోత్సవం ప్రపంచ సాలిడారిటీ ఫండ్ మరియు యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా ప్రచారం చేయబడింది , ఇవి ప్రపంచవ్యాప్తంగా పేదరిక నిర్మూలన కోసం నిర్దేశించబడిన లక్ష్యాలను సాధించడంపై దృష్టి సారించాయి. ఒక వ్యక్తి విద్యకు సహకరించడం ద్వారా లేదా పేదలకు లేదా శారీరకంగా లేదా మానసికంగా వికలాంగులకు సహాయం చేయడం ద్వారా రోజులో పాల్గొనవచ్చు.సుస్థిర అభివృద్ధి లక్ష్యాల విలువ.ఐక్యరాజ్యసమితి ప్రకారం , అంతర్జాతీయ మానవ సంఘీభావ దినోత్సవం.భిన్నత్వంలో మన ఏకత్వాన్ని జరుపుకునే రోజు,అంతర్జాతీయ ఒప్పందాలకు తమ కట్టుబాట్లను గౌరవించాలని ప్రభుత్వాలకు గుర్తు చేసే రోజు,సంఘీభావం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఒక రోజు,

పేదరిక నిర్మూలనతో సహా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు సంఘీభావాన్ని ప్రోత్సహించే మార్గాలపై చర్చను ప్రోత్సహించే రోజు, పేదరిక నిర్మూలన కోసం కొత్త కార్యక్రమాలను ప్రోత్సహించడానికి ఒక రోజు.ఈ రోజున, పేదరిక నిర్మూలన కోసం యూఎన్ కొత్త కార్యక్రమాలను ప్రోత్సహిస్తుంది. అంతర్జాతీయ ఒప్పందాల పట్ల తమ కట్టుబాట్లను గౌరవించాలని ప్రభుత్వాలకు ఈ రోజు రిమైండర్‌గా పనిచేస్తుంది. సంఘీభావం యొక్క ప్రాముఖ్యతను ప్రచారం చేయడానికి ప్రపంచవ్యాప్తంగా ఈవెంట్‌లు జరుగుతాయి. ఈ ఈవెంట్‌లలో ప్రెజెంటేషన్‌లు, సెమినార్‌లు, సమావేశాలు మరియు రౌండ్‌టేబుల్ చర్చలు ఉంటాయి. ఈ సంఘటనలలో చాలా వరకు పేదరికాన్ని ఎలా ఎదుర్కోవాలి అనే దానిపై కూడా దృష్టి పెడుతుంది.

# బిఆర్ఎస్ అప్పులకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం

### తాము చేసిన అప్పుల్లో వడ్డీలకే ఎక్కువ చెల్లింపులు
### ఆర్థికస్థితిపై స్వల్పకాలిక చర్చలో డిప్యూటీ సిఎం భట్టి
### అప్పులపై సభను తప్పుదోవ పట్టిస్తున్నారన్న హరీష్

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్19:** తెలంగాణ అసెంబ్లీలో అప్పులు, వాటి చెల్లింపులపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..తాము అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేశామని తెలిపారు. మొత్తం అప్పు 6 లక్షల 71 వేల కోట్లు ఉంది.. చేసిన అప్పులు సరిగా చెప్పలేదు.. సభను తప్పుదోవ పట్టించారని ప్రతిపక్షం తప్పు పట్టిందని అన్నారు. అంతేగాకుండా తాము చేసిన అప్పులకన్నా, వడ్డీలు కట్టడానికే ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి వస్తోందని అన్నారు. ఏడాదిలో మీరు అప్పులు చేశారంటూ సభ్యులు ప్రశ్నించారు.. అప్పులపై హరీష్‌రావు అనేక ఆరోపణలు చేశారన్నారు. తాను చెప్పే వివరాలు తప్పని ఆర్బీఐ పేరుతో కొన్ని పత్రాలు చూపిస్తున్నారు.. ఉన్నవి లేనట్టు.. లేనివి ఉన్నట్లు చెప్పడం హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లులే రూ.40వేల 150 కోట్లు పెట్టారు.. అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7లక్షల 19వేల కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక లక్ష కోట్లు అప్పు చేశామని.. తాము ఏం చేయలేదని ఆరోపిస్తున్నారని డిప్యూటీ సీఎం అన్నారు. ఏడాదిలో తాము చేసిన అప్పుల వివరాలను సభ దృష్టికి తీసుకొస్తున్నాం.. రూ.52 వేల 118 కోట్లు అప్పు చేశాం.. రూ. 26 వేల కోట్లు వడ్డీ చెల్లించామని తెలిపారు. రూ. 8855 కోట్లు అదనంగా ఆదాయం నుండి వచ్చింది కట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. దుబారా ఎవరు ఖర్చు చేయలేదు.. 1 లక్ష 18 వేల 364 కోట్లు అప్పులకు చెల్లించాం.. తెచ్చిన అప్పుల కంటే? కట్టిన చెల్లింపులే ఎక్కువ అని అన్నారు. రూ. 40 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెడితే.. రూ. 12 వేల కోట్ల బిల్లులు క్లియర్ చేశామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. పదేళ్లు భోజనం సప్లై చేసే కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు ఇవ్వలేదు.. దీంతో పిల్లలకి ముక్కిపోయిన బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు. బిడ్డల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు అని భావించే తాము.. మెస్ ఛార్జీలను పెంచామని, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ఇది తమ కమిట్‌మెంట్ అని భట్టి విక్రమార్క అన్నారు. ఆర్బీఐ రిపోర్ట్ అంటూ హరీష్ చెప్తున్నారు.. 2024లో 3లక్షల 88 వేల కోట్లు హరీష్ పెట్టిన బడ్జెట్ వివరాలే ఆర్బీఐ పేరుతో చెప్తున్నారన్నారు. బడ్జెట్‌లో పెట్టిన అంశాలే ఆర్బీఐ చెప్తుంది.. ఆర్బీఐ కొత్తగా అడిట్ చేయదని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర బ్జడెట్ వివరాలతోనే ఆర్బీఐ వివరాలు చెప్తుంది.. హరీష్ రావు చెప్తున్న వివరాలు..ఆయన పెట్టిన బడ్జెట్ పత్రాల లోనివేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అయితే భట్టి ఆరోపణలపై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సంవత్సరమే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసిందని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. తాను చెప్పింది తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. 'భూములు కుదువపెట్టి అప్పులు తీసుకునేందుకు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రూ.75 కోట్లకు ఎకరం చొప్పున టీజీఐఐసీ భూములు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. భారాస ప్రభుత్వం కూడా మెస్ ఛార్జీలు పెంచింది. వ్యవసాయ యంత్ర పరికరాలకు రాయితీ నిధులు ఇచ్చాం. ఈ ప్రభుత్వం తొలి ఏడాదే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసింది. ఈ లెక్కన అప్పులు చేస్తే ఐదేళ్లలోనే గత ప్రభుత్వ అప్పును మించిపోతారు. మేం పదేళ్లలో రూ.7లక్షల కోట్లు అప్పు చేస్తే.. వీళ్ల అప్పు ఐదేళ్లలోనే రూ.7 లక్షల కోట్లు దాటిపోతుంది. రెవెన్యూ రాబడి, రెవెన్యూ వ్యయం పరంగా చూస్తే.. మేం కూడా మిగులు బ్జడెట్ రాష్టాన్నే అప్పగించాం. రూ.2.93 లక్షల కోట్ల బ్జడెట్‌తో రాష్టాన్ని కాంగ్రెస్‌కు అప్పగించాం. రాష్ట్ర సొంత ఆదాయం రూ.35 వేల కోట్ల నుంచి రూ.1.50 లక్షల కోట్లకు పెంచాం. కరోనా వల్ల, కేంద్ర ప్రభుత్వ వైఖరి కారణంగా రాష్ట్రానికి ఆదాయం తగ్గింది. ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రంపై కొంత అప్పుల భారం పడిందని హరీశ్‌రావు వివరించారు.

# రామగుండం సర్కిల్ ఆఫీస్, రామగుండం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సీపీ

**పజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి**
**పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ ఉండాలి**
**పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్**

**గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం సర్కిల్ ఆఫీస్, రామగుండం పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి గురువారం నాడు తనిఖీ చేసారు. తనిఖీ లో భాగంగా రామగుండం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ కమిషనర్ డిసిపి , ఎసిపి తో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు .అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును,రికార్డ్స్ పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబంధించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు ,నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు పోలీస్ కమిషనర్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు . నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్స్టే షన్ పరిధిలో జరిగే ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార



సేకరణ అవరమని, బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు. వారి తో అక్కడ పరిస్థితి కంట్రోల్ కానప్పుడు వెంటనే ఎస్ఐ కి, సిబ్బందికి సమాచారం అందించి వెంటనే పిలిపించుకోవాలన్నారు. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది విసబుల్ పోలిసింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీల్లో పెద్దపల్లి డికిపిఒ చేతన ఐపిఎస్.,గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, రామగుండము సి ఐ ప్రవీణ్ కుమార్ ,రామగుండము ఎస్ఐ సంధ్యారాణి ,ఎన్టిపిసి ఎస్ఉ ఉదయ్ కిరణ్ ,అంతర్గం ఎస్ ఐ వెంకట్ ఉన్నారు

ఆఫీస్ చుట్టూ తిప్పు తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఆర్ డి ఓ సంబంధిత అధికారులతో మా ట్లాడి లబ్ది దారులకు కుట్టు మిషన్లు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం డి నహిమోద్దీన్, చాంద్ పాషాతో పాటు ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

# విజ్ఞాన విహార యాత్రల కోసం ఆర్టీసీ స్పెషల్ బస్సులు






**జమ్మికుంట యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** ప్రభుత్వ విద్యాసంస్థలు మరియు గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రలకు మరియు సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలకు అతి తక్కువ ఖర్చుతో టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉన్నాయి అని సూపర్ లగ్జరీ ఎక్స్ ప్రెస్ మరియు పల్లె వెలుగు వంటి బస్సు లు కెపాసిటీ బట్టి వినియోగించు కోవాలని ఇట్టి అవకాశాన్ని ప్రభుత్వ విద్యాసంస్థలు మరియు గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు వినియోగం చేసుకోవాలని . ఆర్టీసీ బస్ లో ప్రయాణం సురక్షితం అని హుజూరా బాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ అన్నారు. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్స్: :9959225924, :9704 833971, ఐలయ్య: 7382848235, చరణ్:9177324963 గల నంబర్లకు ఫోన్ చేయాలని రవీంద్రనాథ్, తెలిపారు..

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మిషన్ హై స్కూల్ విద్యార్థులు



**కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** పాలకుర్తి మండలం బసంత నగర్ ఇండియా మిషన్ పాఠశాల చెందిన 9 మంది విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర స్థాయి సీఎం కప్ బేజ్బాల్ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ కృష్ణ గౌడ్ తెలిపారు. మీరు ఈ నెల 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకు హైదరాబాదులోని గచ్చిబౌలి క్రీడ మైదానంలో జరిగే సీఎం క పోటీల్లో ఆడనున్నారు. ఇందులో కేసరి అక్షిత్ కే సాయి ప్రణవ్ బి అక్షయ్ ఈ శరత్ సాయి గౌడ్ సజ్జన్ యాదవ్ పి సాత్విక్ డి విక్షే నాని అంబేద్కర్ మొదలగు వారు ఎంపికై హైదరాబాద్ కు పయనమయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మహేంద్ర కేశవరం సిమెంట్ ఫ్యాక్టరీ యజమా న్యం పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# మాల సంఘం నాయకుల ముందస్తు అరెస్టులు




**మంథని ప్రతినిధి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** హలో మాల చలో అసెంబ్లీ ముట్టడికి మాల సంఘం నాయకులు పిలుపు ఇచ్చిన నేపథ్య ంలోబుధవారం తెల్లవారుజామున మాలసంఘంనాయకులను మంథని పోలీసులు ముందస్తుగాఅదుపులోకి తీసుకోని పోలీస్ స్టేషన్ తరలి చారు.ఇందులో మంథని మాలమహానాడునాయకులు కొండ రవీందర్, బోగే తిరుపతి, రాదండి శంకర్,బడికెల సధి (సతీష్ ), అప్పల పోచం లను అర్ధరాత్రి అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు.



**సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** సాక్షాత్తు పార్లమెంటు సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన దానికి నిరసనగా ఎస్సీ ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ సిద్దిపేట కమిటీ ఆధ్వర్యంలో కోర్టు నుండి అంబేద్కర్ చమాన్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కర్రోళ్ళ రవిబాబు న్యాయవాది మాట్లాడుతూ అరే బాయ్ అమిత్ షాజీ ముమ్మాటికి మా భగవానుడు బాబా సాహెబ్ అంబేద్కరే మీరన్నట్టుగా ఏ భగవానుడు కూడా ఈ దేశ ప్రజలందరి బతుకులు మార్చలేకపోయారు కానీ ఈ దేశ అట్టడుగు వర్గాల ప్రజలని వేల సంవత్సరాలుగా అణిచివేసి ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా బానిసత్వంలోకి నెట్టివేసిన చరిత్ర మీ భగవానులది మీది మీ అగ్రవర్ణ సమాజానిది చివరికి మీరు నిరంతరం పలుకుతున్నా రామ నామం కూడా ఆ శ్రీరాముడు కూడా ఈ దేశ అట్టడుగు వర్గాల ప్రజల బతుకులను ఏమాత్రం మార్చలేకపోయాడు కానీ నిజంగా మీరన్నట్టే దేవుడు అంబేద్కర్ ఈ కోట్లాది పీడిత వర్గాల ప్రజల తలరాతలను చివరికి మీ తలరాతలను కూడా భారత రాజ్యాంగం అనే పవిత్ర గ్రంథం ద్వారా ఈ దేశ తలరాతనే మార్చినటువంటి ఘనుడు ఈ పని చేయటానికి మీ అగ్రవర్ణాలలో ఎవడు లేడు అనే అక్కసుతో మీ అంతర కుట్ర అంతరంగ ఉన్న మీ ఓరువలేనితనం బయల్పడింది ఇక కాస్కో మిస్టర్ అమిత్ షా జి ఈ దేశ ప్రజలకు మీరేంటో మీ వెనకాల ఉన్న మీ సంఘ పరివార్ ఏంటో భారత రాజ్యాంగం పట్ల అది నిర్మించిన బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల మీ కుట్ర బయటపడింది వెంటనే మీ వ్యాఖ్యలని వెనక్కి తీసుకొని దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలి లేదంటే ఏ భారత రాజ్యాంగం ద్వారా నైతే మీరు కూర్చున్న కుర్చీ ఉందో వెంటనే ఖాళీ చేసి రాజీనామా చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాము భవిష్యత్తులో మీ కుట్రని దేశ ప్రజలందరికీ తెలియజేసి మిమ్మల్ని తీసేసే పరిస్థితి రాబోతా ఉంది. అదేవిధంగా నాటినుండి నేటి వరకి మీ అగ్రవర్ణ రాజకీయ పార్టీలు అయినటువంటి కాంగ్రెస్ పార్టీ, సోషలిస్టు, కమ్యూనిస్టుల పేరుతో మరియు ఇతర అగ్రవర్ణ సమాజా రాజకీయ పార్టీలన్నీ కూడా భారత రాజ్యాంగానికి అంబేద్కర్ కి అడుగడుగునా అడ్డుపడుతున్న శక్తులే కనుక ఈ దేశ అట్టడుగువర్గాల ప్రజల బ్రతుకులు నేటికీ మారకుండా కుట్ర పన్నుతున్నారు. ఈ దేశ మెజారిటీ ప్రజలైన అట్టడుగు వర్గాల ప్రజల బ్రతుకులు మారాలంటే వందకి 100% భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేయగల అట్టడుగు వర్గాల నాయకత్వమే ఈ దేశానికి శిరోధార్యం అని అన్నారు. సీనియర్ న్యాయవాది ఏ బాపురావు మాట్లాడుతూ బీజేపీ పాలనా మీ కుట్రలు ఇక చాలు మీరు నిరభ్యంతరంగా తప్పుకోవచ్చు లేదంటే మేమే తోసేసేటువంటి పరిస్థితులు కూడా తీసుకొస్తాము ప్రపంచంలోకెల్లా అతి గొప్ప రాజ్యాంగాన్ని నిర్మించిన బాబాసాహెబ్ అంబేద్కర్ మీ అవమానించడం అంటే ఈ దేశ అట్టడుగు వర్గాల ప్రజలందరినీ అవమానించినట్టేనని అందుకు వెంటనే అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పి. యాదగిరి, జె. యాదగిరి ప్రకాష్, ప్రసాద్, ప్రవీణ్, లావణ్య, అరుణ, లయ రాజ్ కుమార్, పర్వతం రాములు వెంకటేష్ శ్రీనివాస్ రాజేష్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

[illegible]
చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. మన దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందన్నారు. కుప్పం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులతో గురువారం ముఖాముఖి నిర్వహించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్ బాగుండాలని ఎంతో కష్టపడి చదివిస్తారని వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని తెలిపారు. విద్యార్థులను చూస్తుంటే నా కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయి. నేను మీలాగే సరదాగా గడిపాను. కాలేజ్ డేస్ లైఫ్ అంతా గుర్తుంటాయి. నేను చదువుకుంటూ ఉండగా 19 ఏళ్లకే పెళ్లి చేశారు. నాకు ఆ వయసులో ఏమీ తెలీదు. నా భర్త చంద్రబాబు నాపై నమ్మకంతో హెరిటేజ్ బాధ్యతలు అప్పగించారు. ఒక చాలెంజ్ గా తీసుకుని పని చేస్తున్నాను. ఆటపాటలే కాదు కెరీర్ పైనా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. విజయం ఊరికే ఏమీ రాదు.. కష్టపడకుండా వచ్చేది ఏదీ నిలబడదు. ఎంత హార్డ్ వర్క్ చేస్తే అంత ఉన్నత స్థానాలకు మనం చేరుకోగలము. విజయానికి షార్ట్ కట్ లేదు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు. నేను నా కుమారుడు లోకేష్ కి కూడా అదే చెప్పేదాన్నని అన్నారు. ఒకప్పుడు మహిళలు ఇంటికే పరిమితమయ్యేవాళ్లు. తర్వాత పరిస్థితులు మారాయి. అన్ని రంగాల్లోనూ మహిళలు ముందున్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదు. ఐటీ రంగంలో కూడా మహిళలు అద్భుతంగా రాణిస్తున్నారు. మగవారితో సమానంగా



ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మాటిస్తున్నాను. ఈ సందర్భంగా కుప్పం డిగ్రీ కాలేజీ ఆవరణలో ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని భువనేశ్వరి హామీ ఇచ్చారు. అనంతరం కాలేజీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ శ్రీకాంత్ సహా పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.



# అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలి.



**సూర్యాపేట, యదార్ధ వాది ప్రతినిధి, డిసెంబర్ 19 :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వ్యవస్థలోని పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ బద్ధంగా పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై హోంశాఖ మంత్రిగా రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన అమిత్ షా అంబేద్కర్ పై అహంకారపూరితమైన వ్యాఖ్యలు ప్రతి ఒక్కరు ఖండించాలని, కేంద్రమంత్రి వర్గం నుండి ఆయనను వెంటనే భర్త రఫ్ చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. పార్లమెంటులో అంబేద్కర్ పై అమిత్ షా అహంకార పూరిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నల్లాలబావి సెంటర్లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత అహంకారంతో అంబేద్కర్ ఏమైనా దేవుడా, ఆయనను పదే పదే స్మరించడం కన్నా దేవుడిని స్మరిస్తే స్వర్గానికి వెళతారని అంబేద్కర్ ని అవమానపరిచే విధంగా వ్యాఖ్యానించడం దుర్మార్గమని అన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన హోం మంత్రి షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పేరును పదే పదే పలకరిస్తే బాధగా ఉండే అమిత్ షాకు ఆయన ఏర్పాటు చేసిన రాజ్యాంగబద్ద మంత్రి పదవిలో ఎందుకు ఉన్నావని ప్రశ్నించారు. అన్ని వర్గాల ప్రజలకు సమున్నత గౌరవాన్ని కల్పించే విధంగా రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఈ దేశంలో నిజమైన దేవుడు అని పేర్కొన్నారు. అంబేద్కర్ పట్ల ఆయన రచించిన రాజ్యాంగం పట్ల బిజెపికి ఉన్న వక్రబుద్ధి ఈ సందర్భంగా బయటపడిందని అన్నారు. అంబేద్కర్ పేరు లేకుండా చేసి ఆయన రచించిన రాజ్యాంగాన్ని, రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లను తొలగించాలని కుట్రలో భాగంగానే అమిత్ షా వ్యాఖ్యానించారని తెలిపారు. రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని ప్రవేశపెట్టి దళిత,గిరిజనులను, ప్రజాస్వామ్య శక్తులను ఈ దేశంలో మనుగడ లేకుండా చేయాలని కుట్రలో భాగంగానే అమిత్ షా అహంకారపూరిత మాటలు మాట్లాడారని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపునిచ్చారు. మనువాద కేంద్ర ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా,రాజ్యాంగ రక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాటాలు ఉధృతం చేయాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి కొలిశెట్టి యాదగిరిరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పిండిగ నాగమణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, ఎన్పిఆర్డి జిల్లా అధ్యక్షులు అరవపల్లి లింగయ్య నాయకులు కృష్ణారెడ్డి శ్రీలత విగ్నేష్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి




**సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19 :** సమగ్ర శిక్షా ఉద్యోగుల ర్యాలీలో పాల్గొని మద్దతు తెలిపిన యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా నాయకత్వం.. సిద్ధిపేట జిల్లా పట్టణంలో భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నుండి పాత బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీలో పాల్గొని వారికి మద్దతు తెలిపిన సిద్దిపేట జిల్లా నాయకత్వం. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి చంద్లాపురం మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల మంది సమగ్ర శిక్షా ఉద్యోగులు దాదాపు 12 సంవత్సరాల నుండి తక్కువ వేతనానికి ఎక్కువ పని చేస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన వారికి ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత సంవత్సరం ఎన్నికల హమిలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేపట్టి సంవత్సరం గడుస్తుంది అయినప్పటికీ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం వైపు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని, నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలల్లో తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గానికి, ప్రజా ప్రతినిధులకు,రాష్ట్ర ప్రజానీకానికి తెలిసేలా రోడ్డెక్కి వారి సమస్యల పరిష్కారం కోసం గత 13 రోజుల నుండి నిరంతరాయంగా పోరాటాలు నిర్వహిస్తుంటే ప్రజా పాలన అందిస్తున్నామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం వారిని పట్టించుకున్న పాపాన పోలేదని, సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం ద్వారా అధిక భారం దాదాపు 60 శాతం కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది, రాష్ట్ర ప్రభుత్వం కేవలం 40 శాతం మాత్రమే భరిస్తుంది అయినా కూడా దీనిపైన ఆలోచన చేయకుండా గతంలో నుండి ప్రభుత్వం అధీనంలో వుంటూ రాష్ట్రాభివృద్ధి కోసం ఎంతగానో శ్రమిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులను పట్టించుకోకుండా కొత్త ఉద్యోగాలను భర్తీ చేసే ఆలోచనలో ఉందని, రాష్ట్ర ప్రభుత్వం సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులు గా ఎంపిక చేయాలంటే అర్హత పొందాల్సిన ప్రభుత్వ పరీక్షలు, ఇంటర్యూలు, ఇతర నైపుణ్యాలు అన్నిటిలో అర్హత పొందిన వీరిని రెగ్యులరైజ్ చేయకుండా పనిచేయించుకోవడం శ్రమదోపిడి కిందికే వస్తుందని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరాయంగా పోరాడుతారని అలాంటి వారికి రాష్ట్ర ప్రజలు కూడా మద్దతు తెలిపితే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏమవుతుందో ఆలోచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు, మరియు యుఎస్ఎఫ్ఐ నాయకులు అరవింద్, జాన్, ఆయుష్, వినయ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**-ప్రభుత్వ విద్యాలయాలు, అంగన్వాడిల్లో ఆకస్మిక తనిఖీ**
**-ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష**



**ఎల్లారెడ్డి పేట/ ముస్తాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** ప్రభుత్వ విద్యాలయాలు, అంగన్వాడిల్లో తప్పనిసరిగా నాణ్యతతో మెనూను పాటించాలని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష సూచించారు. జిల్లాలోని ఎల్లారెడ్డిపేట మండలంలోని అగ్రహారం, వెంకటాపూర్ గ్రామాలు, ముస్తాబాద్ మండలం ఆవునూర్ లోని మండల పరిషత్, జిల్లా పరిషత్ విద్యాలయాలు, అంగన్వాడి కేంద్రాలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా విద్యాలయాల్లో మెనూ చార్ట్ ను ముందుగా పరిశీలించారు. అనంతరం అక్కడ సిద్ధం చేస్తున్న ఆహార పదార్థాలు, వాటికి వినియోగిస్తున్న వివిధ పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టోర్ రూమ్ లోని నిల్వ చేసిన పదార్థాలను పరిశుభ్రతను తనిఖీ చేశారు. అనంతరం ఫుడ్ ఇన్స్పెక్టర్ మాట్లాడారు. విద్యాలయాల్లో ప్రభుత్వ నిబంధనలు మేరకు నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను విద్యార్థులకు పెట్టాలని సూచించారు. కచ్చితంగా మెనూ పాటించాలని పేర్కొన్నారు. ఆహార ప్రాంతాలు సిద్ధం చేస్తున్న పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఇక్కడ ఆయా విద్యాలయాల హెచ్ఎంలు అంగన్వాయ అంగన్వాడి కేంద్రాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ డ్రోన్ సర్వేను పరిశీలించిన

**అమృత్ 2.0 స్కీం కింద ఎంపిక**
**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** సిరిసిల్ల పట్టణంలో చేపట్టిన డిజిటల్ డ్రోన్ సర్వేను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం పరిశీలించారు. ప్రతిష్టాత్మక అమృత్ 2.0 స్కీం కింద సర్వే అఫ్ ఇండియా ఆధ్వర్యంలో రూపొందిస్తున్న నూతన మాస్టర్ ప్లాన్ ల కొరకు సిరిసిల్ల పట్టణము ఎంపికైంది. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణ సమగ్రాభివృద్ధి కొరకు సర్వే అఫ్ ఇండియాతో సిరిసిల్ల నూతన మాస్టర్ ప్లాన్ తయారీకై డిజిటల్ డ్రోన్ సర్వేను గురువారం ఉదయం 11.00 గంటలకు పట్టణంలోని బతుకమ్మ ఘాట్ వద్ద నిర్వహించారు. సర్వేలో బాగంగా సర్వే అఫ్ ఇండియా సిబ్బంది విలీన గ్రామ పంచాయతీలు, సిరిసిల్ల పట్టణంలోని గుర్తించిన వివిధ లొకేషన్ పాయింట్ల నుంచి డిజిటల్ డ్రోన్ సర్వే చేయనున్నారు.ఈ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఇక్కడ సిరిసిల్ల మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లావణ్య, పలువురు కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేంజ్ మేకర్స్ అవార్డు అందుకున్న సూర్యాపేట మున్సిపాలిటీ

**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19 :** స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాలు, స్వచ్ఛ సర్వేక్షన్ లో మెరుగైన ప్రదర్శన, ప్లాస్టిక్ వ్యర్థాలతో టైల్స్ బ్రిక్స్ మ్యాట్లు, ఇతర వస్తువులు తయారు చేయడం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్వచ్ కార్యక్రమాలు మరియు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన మున్సిపాలిటీలకు సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్, యం ఓ హెచ్ యు ఏ సంయుక్తంగా ఢిల్లీలో డిసెంబర్ 19 న సిల్వర్ హోక్ హాల్ లో ఏర్పాటు చేసిన చేంజ్ మేకర్స్ కార్యక్రమంలో డైరెక్టర్ డా. సునీత నరైన్ చేతుల మీదుగా చేంజ్ మేకర్ అవార్డు ను సూర్యాపేట పురపాలక సంఘ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చిప్పలపల్లి శివప్రసాద్ అందుకోవడం జరిగింది. చేంజ్ మేకర్స్ అవార్డు సూర్యాపేట మున్సిపాలిటీకి రావడం పట్ల చైర్మన్ పెరుమాళ్ళ అన్న పూర్ణ , కమిషనర్ బి. శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేస్తూ పారిశుద్ధ అధికారులకు సిబ్బందికి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ కి అభినందనలు తెలియజేశారు.



రంగానికి సంబంధించి శాసన మండలిలో సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ ఏడాది 8 కొత్త మెడికల్ కాలేజీలను ప్రారంభించామని మంత్రి గుర్తు చేశారు. ఒక్కో కాలేజీలో 50 సీట్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. అన్ని కాలేజీల్లో ఎన్ఎంసీ నిబంధనలకు అనుగుణంగా ఫాకల్టీని నియమించామన్నారు. అన్ని హాస్పిటల్స్‌లో కలిపి 2500లకు పైగా డయాగ్నస్టిక్స్ యంత్రాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. ఈ యంత్రాల మెయింటనన్స్, రిపేర్లకు స్పెషల్ సెల్స్ ఏర్పాటు చేశామన్నారు. అవసరాన్ని బట్టి అవసరమైన చోట ఎంఆర్ఐ స్కానింగ్ సర్వీసులు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. యంత్రాలు నడిపేందుకు అవసరమైన హెచ్ఆర్‌ను కూడా రిక్రూట్ చేస్తామన్నారు. కేన్సర్ స్క్రీనింగ్ కోసం మొబైల్ స్క్రీనింగ్ సర్వీసులు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. అలాగే, రీజనల్ కేన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నామని ఆయన వెల్లడించారు. ప్రభుత్వ హాస్పిటళ్లకు ప్రజలే యజమానులు అని మంత్రి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌తో పాటు, జిల్లాల్లోనూ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. ఆ ప్రయత్నంలో భాగంగానే హైదరాబాద్‌లో సుదీర్ఘ కాలంగా పని చేస్తున్న కొంతమంది సీనియర్ డాక్టర్లను జిల్లాలకు ట్రాన్స్‌ఫర్ చేశామన్నారు. రాబోయే రోజుల్లో 90 శాతం ట్రీట్‌మెంట్ జిల్లాల్లోనే అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.





## -ప్రతి రోజూ పాఠశాలలో 7,8వ పీరియడ్స్ లో రిమీడియట్ బోధన
### -జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19 :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్య బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రాథమిక విద్యను మన జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పటిష్టం చేసేందుకు ఉపాధ్యాయులంతా కలిసి కృషి చేయాలని , విద్యార్థులలో పఠనం, గణిత సామర్థ్యాలు పెంచాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు పాఠశాలలను సందర్శించినప్పుడు బోధన ప్రక్రియలో కొన్ని లోటు పాట్లు గమనించడం జరిగిందని, వాటిని గుర్తించి అన్ని పాఠశాలలలో వీటిని అభివృద్ధి చేయుటకు జిల్లాలోని ఒక వెయ్యి 75 మంది ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు డిఆర్పీల ద్వారా 14 మండలాలలో కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. పాఠశాలలో బోధన విధానంలో ఉన్న లోపాలను సవరించుకొని మీ పాఠశాలలోని 80 శాతం పిల్లలలో పఠన ,గణిత సామర్థ్యాలు పెంచినట్లయితే జిల్లా స్థాయిలో పాఠశాల ఉపాధ్యాయులకు ప్రోత్సాహక సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలపడం జరిగింది. విద్యార్థులలో సామర్థ్యాలను పెంచుటకై మధ్యాహ్నం షెడ్యూల్ లో ఏడు, ఎనిమిది పీరియడ్స్ ను పీరియడ్స్ ను రిమీడియట్ బోధనను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై అవగాహన పోస్టర్ ఆవిష్కరణ



**నూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19 :** నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం లో భాగం గా జిల్లా కలెక్టర్ అదేశానుసారం ఈరోజు జిల్లా లోని అన్ని మండలలో పోస్టర్ ఆవిష్కరణ, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించటం జరిగినది . సూర్య పేట జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సూర్యాపేట లో అవగహన కార్యక్రమము పోస్టర్ ఆవిష్కరణ, ప్రతిజ్ఞ నిర్వహిచటం జరిగినది ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహ రావు, డిప్యూటీ తహసీల్దార్, ఎంపీడివో మాట్లాడుతు యువత మత్తుపదార్థాలకు బానిస కావొద్దు అని అన్నారు, జీవితాలను మరియు వృత్తిని ప్రభావితం చేసే మాదకద్రవ్య వ్యసనానికి గురికాకుండా విద్యార్థులను, యువకులను తల్లి దండ్రులు చూడాలని అన్నారు.మాదక ద్రవ్యాల వాటి నివారణ పై అవగాహన కల్పించారు. విద్యార్థుల చేత మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం సిడిపీవో, సూపర్ వైజర్స్, ప్రిన్సిపాల్, అధికారులు , కార్యాలయ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే



**పెద్దవల్లి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్19:** ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం పెద్దపల్లి పట్టణం అమర్ నగర్ చౌరస్తా వద్ద 35వ వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే ను జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే పై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలు సైతం అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకొని సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్ లతో సహకరించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్యుమరేటర్ లు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని, సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైతే అదనపు లాగిన్లు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దానిమ్మ పండులో దాగిన ఆరోగ్య రహస్యాలు..



దానిమ్మ భారతదేశంలో ఎక్కువగా పెరిగే పండ్లలో ఒకటి. ఇది ఆరోగ్యానికి అనేక రకాల ప్రయోజనాలను అందించే ఒక అద్భుతమైన పండు. దానిమ్మను కేవలం ఒక సజీవ రుచికరమైన ఫలంగా మాత్రమే కాకుండా, ఆరోగ్యరంగంలోనూ ఎంతో ముఖ్యమైనది. దానిమ్మను తినడం ద్వారా మనకు లభించే లాభాలు చాలా ఉంటాయి. మొదటిగా, దానిమ్మను తినడం ద్వారా మన శరీరానికి విటమిన్ %జ%, విటమిన్, పౌష్టిక విలువలు, ఖనిజాలు, మరియు ఆంటీ ఆక్సిడెంట్లు అందుతాయి. ఈ పండులో ఉండే విటమిన్ %జ% మన రోగ నిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా ఇది చర్మం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, జలుబు మరియు దగ్గు వంటి సమస్యల నుండి మనను రక్షించడంలో ఉపకరిస్తుంది. దానిమ్మలో అధికమైన ఆంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి శరీరంలోని హానికరమైన కణాలు, ఉత్పత్తి చేసే అస్థిరతలను పోగొట్టడానికి సహాయపడతాయి. కాబట్టి, దానిమ్మను తినడం ద్వారా మన జీవనకాలాన్ని పెంచడంలో సహాయపడుతుంది. ఇది హృదయ ఆరోగ్యం కోసం కూడా చాలా ఉపయోగకరమైనది. దానిమ్మ పానీయం లేదా దానిమ్మ రసం తినడం ద్వారా మనం నలుపు, మధుమేహం, గుండెపోటు వంటి అనేక సమస్యల నుంచి రక్షణ పొందవచ్చు. పోషక విలువలు కూడా దానిమ్మలో అధికంగా ఉంటాయి. ఇందులో ఉండే ఫైబర్ మన జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఫైబర్ ఉన్న ఆహారం తినడం వల్ల జీర్ణం సజావుగా జరుగుతుంది. రక్త చక్కెర స్థాయి నియంత్రణలో సహాయపడుతుంది. అలాగే, దీని ద్వారా కడుపు మంటలు, గ్యాస్ వంటి సమస్యల నుండి ఉపశమనం కూడా లభిస్తుంది. మరిన్ని ప్రయోజనాలుగా, దానిమ్మ తినడం వల్ల బరువు నియంత్రణ కూడా సాధ్యం అవుతుంది. దీనిలో ఉండే ఫైబర్ మరియు తక్కువ క్యాలరీలు, దీన్ని బరువు తగ్గించుకునే వారికి ఉత్తమ ఆహారంగా మారుస్తుంది. ఇది బరువు పెరిగే ఆహారాన్ని తగ్గించి, శరీరంలో ఎలాంటి అధిక మాసం పెరుగుదలను నివారిస్తుంది. దానిమ్మ రసం, పంచదార మరియు చెక్కతో చేసిన మాస్కులు చర్మాన్ని మృదువుగా మార్చడంలో సహాయపడతాయి. ఇవి ముఖంపై ఉన్న మచ్చలు, పిగ్మెంటేషన్, జుట్టు సమస్యలు తగ్గించడానికి కూడా బాగా పనిచేస్తాయి. ఈ మాస్కులు చర్మం మీద హాయిగా పనిచేసి, ప్రాకృతిక గ్లోను ఇవ్వడంలో సహాయం చేస్తాయి. రోజూ ఈ మాస్కులు ఉపయోగించడం వల్ల చర్మం కొత్తగా, ఉజ్వలంగా కనిపిస్తుంది. అందుకే దానిమ్మ చర్మ సంరక్షణలో చాలా ఉపయోగకరమైనది.. దానిమ్మను రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే మన శరీరానికి మంచి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇది మన శరీరానికి మంచి పోషకాలు అందించి, రోగ నిరోధక శక్తిని పెంచడం, చర్మం మరియు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, జీర్ణక్రియను సక్రమంగా నిర్వహించడం వంటి అనేక లాభాలను అందిస్తుంది. దానిమ్మ ఆరోగ్యానికి చాలా మంచి ప్రయోజనాలు అందిస్తుంది. దానిని రోజూ తినడం మంచి అలవాటు అవుతుంది. అలా దానిమ్మను రోజూ తింటే, మన ఆరోగ్యం మెరుగుపడుతుంది.

## జీమెయిల్, వాట్సప్ లకు మస్క్ చెక్...

**న్యూయార్క్, డిసెంబర్ 19:** ముంబాయి ముంబై దగ్గర అరేబియా సముద్రంలో జరిగిన పడవ ప్రమాదం జరిగింది. ఒక నేవీ స్పీడ్ బోట్ వేగంగి వచ్చి గేట్ వే ఆఫ్ ఇండియా నుంచి ఎలిఫెంటా దీవులకు పర్యాటకులతో వెళ్తున్న ఫెర్రీని ఢీకొట్టింది. దీంతో ఫెర్రీ సముద్రంలో మునిగిపోయింది. ఘటనలొఓ పదమూడు మంది మృతి చెందారు. నేవీ బోట్ లో ఐదుగురు వుండగా ఫెర్రీలో 110మంది ప్రయాణికులు వున్నారు. మృతుల్లో ముగ్గురు నేవి సిబ్బంది వున్నారు. 101 మందిని కాపాడినట్లు అధికారులు తెలిపారు. నేవీ బోటు మరమత్తుల అనంతరం పరీక్షలు చేస్తుండగా అదుపు తప్పినట్లు నేవీ ప్రకటించింది. డవ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రధాని మోదీ ?2లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి ?50,000 చొప్పున ఇవ్వనున్నట్లు ప్రకటించారు. నౌకా దళం, కోస్ట్ గార్డు సహాయక చర్యలు చేపట్టాయి. పదికొండు నేవి బోట్లు, మెరైన్ పోలీసుల మూడు బోట్లు బాధితులను రక్షించాయి.

## మధుమేహం పనిపట్టే కొత్త ఔషధం..




టోక్యో, : మధుమేహాన్ని నియంత్రించే కొత్త ఔషధాన్ని జపాన్‌లోని కుమమొటొ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. హెచ్‌పీహెచ్-15 అనే ఈ ఔషధం ఒంట్లో చక్కెర స్థాయిలను అదుపు చేయడంతో పాటు పేరుకుపోయిన కొవ్వును తగ్గించడానికి సైతం సమర్థంగా పని చేస్తున్నదని శాస్త్రవేత్తలు తెలిపారు. ప్రస్తుతం ఉపయోగిస్తున్న మెట్ఫార్మిన్ కంటే ఇది మెరుగ్గా పని చేస్తున్నట్టు చెప్పారు. ప్రొఫెసర్ ఐచి అరకి, అసోసియేట్ ప్రొఫెసర్ హిరోషి తతీషి నేతృత్వంలోని పరిశోధకుల బృందం హెచ్‌పీహెచ్-15ను అభివృద్ధి చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలు

### షుగర్‌తోపాటు కొవ్వునూ తగ్గిస్తుంది!
### హెచ్‌పీహెచ్-15తో షుగర్ కంట్రోల్
### కొవ్వును తగ్గించేందుకూ ఉపయోగం
### అభివృద్ధి చేసిన జపాన్ శాస్త్రవేత్తలు

'డయాబెటొలోజియా' అనే జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. కాలేయం, కండరాలు, కొవ్వు కణాలు గ్లూకోజ్‌ను శోషించుకోవడాన్ని మెరుగుపర్చడం ద్వారా ఇది షుగర్ లెవల్స్‌ను అదుపు చేస్తున్నట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు. తక్కువ డోసుతోనే ఇది మెట్ఫార్మిన్ కంటే మెరుగ్గా పని చేస్తున్నట్టు తేల్చారు.

కొవ్వును కరిగించడానికీ ఉపయోగం: చర్మం కింద పేరుకుపోయిన కొవ్వును తగ్గించడంలోనూ, ఫ్యాటీ లివర్‌ను నయం చేయడంలోనూ హెచ్‌పీహెచ్-15 సమర్థంగా పని చేస్తున్నట్టు వెల్లడించారు. ఇందులో యాంటీఫైబ్రొటిక్ గుణాలు కూడా ఉన్నాయని, మధుమేహ బాధితుల్లో సాధారణంగా కనిపించే లివర్ ఫైబ్రోసిస్‌ను తగ్గించడానికీ ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. మెట్ఫార్మిన్ తీసుకునే వారిలో లాక్టిక్ యాసిడ్ ఉత్పత్తి ఎక్కువవడం సమస్యగా ఉంటుందని, హెచ్‌పీహెచ్-15తో ఈ సమస్య చాలా తక్కువ అని తెలిపారు. మధుమేహంతో పాటు ఊబకాయం ఉన్న వారి చికిత్సకు ఈ ఔషధం మెరుగ్గా పని చేస్తుందని చెప్పారు.

## విన్నపాలపై ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదిక అందిస్తాం..

**హనుమకొండ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** ఎస్సీ కులాల ఉప వర్గీకరణ కోసం నిర్వహించిన బహిరంగ విచారణలో తమ దృష్టికి వచ్చిన అభ్యర్థనలు, విన్నపాలపై పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేస్తామని ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో వివిధ ఎస్సీ కులాల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్నామని తెలిపారు. హనుమకొండ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల విచారణ కమిషన్ ఆధ్వర్యంలో గురువారం షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక అధ్యయనం కోసం వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో బహిరంగ విచారణ నిర్వహించారు. వర్గీకరణపై ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ ఎస్సీ కుల సంఘాలు ఇచ్చిన దరఖాస్తులను ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఏక సభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ వివిధ ఎస్సీ కుల సంఘాల నుంచి 135 వినతులు, అభ్యర్థనలు అందాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన న్యాయపరమైన అంశాలు, ఉద్యోగ, సామాజిక పరిస్థితులు, చరిత్రాత్మక వ్యవహారాలను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల కుల సంఘాల అభ్యర్థనలు , వినతులు సేకరించి ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక అందిస్తామని పేర్కొన్నారు. బహిరంగ విచారణ జరగకంటే ముందు హనుమకొండ ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి ఏకసభ్యకమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేశారు. పలు అంశాలను చర్చించారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను ఘనంగా సన్మానించారు. వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని హనుమకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాల్ పల్లి జిల్లాల నుంచి ఎస్సీ కుల సంఘాల నాయకులు ప్రతినిధులు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు. హసన్పర్తి మండలం సుబ్బాయ పల్లి ఎస్సీ కాలనీ సందర్శన : హసన్పర్తి మండలం సుబ్బాయపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీని ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీలతో ప్రత్యేకంగా మాట్లాడారు. వసతుల కల్పన, మౌలిక సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కాలనీ వాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,సాంఘిక సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల డిఎస్సి డివో , ఎస్ డబ్ల్యూ ఓ లు, ఎస్సీ, ఎస్టి, విజిలెన్స్ కమిటీ మెంబర్ ఈవి శ్రీనివాస్ రావు, పలువురు జిల్లా అధికారులు, వివిధ ఎస్సీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కోవిడ్–ఎయిడ్స్–గుండెపోట్లు ఇలా భయంకరమైన వ్యాధులు ఏమైనా వాటి నియంత్రణ కోసం ఆయన అనేక పరిశోధనలు చేశారు. మన రాష్ట్రంలో ఎయిడ్స్ వ్యాధిపై తిరుగుబాటు బావుటా ఎగరేసిన డాక్టర్లలో ఆయన పేరు అగ్రస్థానంలో ఉంటుంది. భయపెట్టే రోగాలను సులభంగాఎలాఎదిరించాలోప్రజానీకానికితెలియజేశారు. బాధితుల్లో ధైర్యాన్నినింపటమే కాకుండా,సులభమైన మెళకువ లు పాటించటం ద్వారా సాంక్రమిత వ్యాధుల నుంచి ఎలా భయటప డొచ్చో వివరిస్తున్నారు. భయంకరమైన రోగాలున్న వారిని సైతం ఆదరించి అక్కున చేర్చుకొని వైద్యం అందించి వారి ప్రాణాలను కాపాడేస్తుంటారు. ధైర్యంగా ఉంటే రోగం నయమవుతుందని ఊపిరిలూదుతుంటారు. ఆయనే ప్రముఖ సాంక్రమిత వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ యనమదల మురళీకృష్ణ. కాకినాడలో గత 24 సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తూ ప్రపంచస్థాయి గుర్తింపు పొందారు. డాక్టర్ యనమదల మురళీకష్ణ మూడు దశాబ్దాలుగా ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు తనవంతుగా కృషిచేస్తున్నారు. కేవలం రెండు ఔషధాలతో హెచ్ఐవిని జీరో లోడ్‌కు చేర్చొచ్చునని 20 ఏళ్ల క్రితమే ప్రయోగాత్మకంగా ఆయన నిరూపించారు. శాస్త్రీయ ఆధారాలతో 2004లో ఫ్రాన్స్‌లో జరిగిన సదస్సులో పరిశోధనా సారాంశాన్ని సైతం సమర్పించారు. కాల పరీక్షలో నెగ్గిన ఈ చికిత్సా విధానం ఇప్పుడు ప్రపంచానికి ప్రామాణికంగా నిలిచింది. 1996 నుంచి ప్రపంచవ్యాప్తంగా హెచ్ఐవి చికిత్సలో మూడు లేదా అంతకంటే ఎక్కువ ఔషధాల కాంబినేషన్‌ను అమలు చేస్తున్నారు. 2000 నుంచి డాక్టర్ మురళీకృష్ణ ప్రధానంగా రెండు ఔషధాల కాంబినేషన్‌లతోనే వైద్యాన్ని అందిస్తున్నారు. హెచ్ఐవి వైరల్ లోడును కనిష్టంగా (అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు గుర్తించలేనంత) తక్కువస్థాయి (అన్‌డిటెక్టబుల్)కి తీసుకురావటమనేది హెచ్ఐవి (యాంటీ రెట్రో వైరల్) ట్రీట్మెంట్ ప్రధాన లక్ష్యం. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన యాంటీ రెట్రో వైరల్ ఔషధాల సంఖ్య

25కు పైనే ఔషధాలు ఉన్నాయి. గతంలో హెచ్ఐవి చికిత్స తీసుకోని (యాంటీ రెట్రోవైరల్ నైవ్) పేషెంట్స్‌లో రెండు ఔషధాల కాంబినేషన్ చికిత్స మెరుగైన ఫలితాలు ఇస్తుందని ఆయన ప్రపంచానికి చాటిచెప్పారు. అందుబాటు లోని మందులు, హెచ్ఐవి క్రిమిపై పూర్తి అవగాహనతో ఇలా రెండు యాంటీ రెట్రో వైరల్ ఔషధాల కాంబినేషన్ చికిత్స మెరుగైన ఫలితాలను అందిస్తుందని తన అధ్యయనాలతో నిరూపించారు. ఈ విషయమై శాస్త్రీయ ఆధారాలతో 2004లో ఫ్రాన్స్‌లో జరిగిన 13వ ఇంటర్నేషనల్ సింపోజియం ఆన్ హెచ్ఐవి, ఎమర్జింగ్ ఇన్ఫెక్షన్ డిసీజెస్ సదస్సులో యనమదల పరిశోధనా సారాంశాన్ని సమర్పించారు. 2022 చివరి నుండి ఈ రెండు ఔషధాల కాంబినేషన్ చికిత్సను ఒక విధానంగా అన్ని అంతర్జాతీయ ఎయిడ్స్ చికిత్స మార్గదర్శకాలలో చేర్చారు. కొత్తగా హెచ్ఐవి నిర్ధారించబడిన వారికి రెండు ఔషధాల యాంటీ రెట్రో వైరల్ కాంబినేషన్ చికిత్స విధానాన్ని ఇవ్వొచ్చునని సూచించారు.

**రోగుల జీవన ప్రమాణాల పెంపు:** గత 24 సంవత్సరాల్లో డాక్టర్ మురళీకృష్ణ 6500 మందికి పైగా హెచ్ఐవి బాధితులకు చికిత్సలు చేశారు. వారి జీవిత కాలాన్ని వృద్ధి చేసి, జీవన ప్రమాణాలను పెంచేశారు. కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో మైక్రోబయాలజీలో ఎండి చేసిన ఆయన 1997 నుంచి హెచ్ఐవి నియంత్రణ కోసం నిరంతరం తన కృషిని కొన సాగిస్తూనే ఉన్నారు. హెచ్ఐవి రోగుల్లో వ్యాధి తీవ్రత అంచనాకు సీడీ4 లింఫోసైట్ కణాల సంఖ్య, హెచ్ఐవి వైరల్ లోడ్ పరీక్షలు చేస్తారు. ఇవి బాగా ఖరీదైనవి. అన్ని చోట్లా లభ్యం కావు. ఎయిడ్స్ జబ్బులో అధికంగా ప్రాణాలు తీసేది క్షయ వ్యాధి. దీని భారిన పడిన రోగుల్లో ఖరీదైన పరీక్షల స్థానంలో చౌకగా దొరికే 'మాంటూ' (ట్యూబర్ క్యులిన్) పరీక్షను ఉపయోగించొచ్చునని మురళీకృష్ణ ప్రతిపాదించారు. హెచ్ఐవి జబ్బులో క్షయవ్యాధి గురించి శాస్త్రీయ పరిశోధన చేశారు. 2000లో దక్షిణాఫ్రికాలోని దర్బన్‌లో జరిగిన 13వ అంతర్జాతీయ ఎయిడ్స్ సదస్సులో తన పరిశోధనా సారాంశ పత్రాలను ఆయన

అవగాహన కల్పనకు కృషిచేశారు. 2000లో ఆయన ప్రచురించిన 'ఎయిడ్స్' పుస్తకం గొప్ప జనాదరణ పొందింది. కోవిడ్ పీడ సమయంలో తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ భరోసానిచ్చారు. పలు టీవీ చర్చల్లో పాల్గొని ప్రజలకు భరోసాని ఇచ్చారు. 'కోవిడ్–ఎయిడ్స్–నేను' పేరుతో 2022 జనవరిలో ఆయన ప్రచురించిన ఆత్మ కథాత్మక వైద్య ఆరోగ్య గ్రంథం మేధావులు, సామాన్యుల నుంచి ఆదరణ చూరగొంది. 2024 మార్చిలో 'హెచ్ఐవి ఎయిడ్స్' పుస్తకాన్ని తెలుగులో ప్రచురించారు. మే నెలలో 'హెచ్ఐవి ఎయిడ్స్ ఇన్ ఇండియా అండ్ డెవలపింగ్ కంట్రీస్' పుస్తకాన్ని వెలువరించారు.

**హోమ్‌కేర్‌తో కరోనా నుంచి విముక్తి:** ఏస్పిరిన్ – ప్రెడ్నిసొలన్ – ఎజిత్రోమైసిన్ లతో తేలికపాటి కోవిడ్ జబ్బుకి ఇంటి వద్దనే చికిత్స తీసుకోవడానికి రూపొందొంచిన ఈ కిట్టు తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది మందికి భరోసాను ఇచ్చింది, వేలాది మందికి ప్రాణాలను నిలిపింది. కోవిడ్ తర్వాత ఏస్పిరిన్ వాడకంతో గుండె పోటు ముప్పును నివారించొచ్చునని తెలియజేశారు.

**జిమా ప్రశంసతో ప్రత్యేక గుర్తింపు:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), దేశంలో అత్యధిక వైద్యులు చదివే 'జర్నల్ ఆఫ్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్' (జిమా) డాక్టర్ మురళీకృష్ణ కషికి ప్రత్యేక గౌరవాన్ని ఇచ్చింది. ఎయిడ్స్ వ్యాధి విస్తృతంగా వ్యాపించిన అభివృద్ధి చెందిన దేశాల్లో వ్యాధి తీరు తెన్నులను గురించి ఈ ఏడాది మేలో ప్రచురించిన 'హెచ్ఐవి ఎయిడ్స్ ఇన్ ఇండియా అండ్ డెవలపింగ్ కంట్రీస్' పుస్తకాన్ని జాతీయస్థాయిలో జర్నల్ ఆఫ్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్, నవంబరు 2024 సంచికలో విశేషంగా ప్రస్తావించారు. వృద్ధిలో ఉన్న దేశాలు, పేద దేశాల నుండి ఇంతవరకు ఎయిడ్స్ పై ఈ తరహా పుస్తకాలు లేని లోటును ఈ పుస్తకం పూరించిందన్నారు. డాక్టర్ మురళీకృష్ణ లోతైన అధ్యయనం, విస్తృత అనుభవంతో రాసిన ఈ పుస్తకం వైద్యులు – ఆరోగ్య విధానకర్తలు –సామాన్యులకు కూడా ఎయిడ్స్ జబ్బు గురించి తగిన అవగాహన ఇస్తుందనటంలో సందేహం లేదు.

కుట్ర చేస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఎస్సీ వర్గీకరణ జరగదని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరాది రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాయని గుర్తు చేశారు. బిజెపి ఓట్ల రాజకీయంతో ఎస్సీల మధ్య చిచ్చు పెడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, దుంపల రాజనర్సయ్య, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, భూపెల్లి నగేష్ ,మాల సంఘ పట్టణ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, సామ ల వేణుగోపాల్, గంగారెడ్డి, రాజశేఖర్, శంకర్ రాజేందర్, మురళి, శేఖర్, సురేష్, లింగం తదితరులు ఉన్నారు.

## ఆల్ ఇండియా పోలీస్ కోకో ఛాంపియన్షిప్ కు ఎంపికైన కానిస్టేబుల్



**జగిత్యాల,యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** జిల్లా ఆర్మ్ రిజర్వుడు విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న తుడి మల్లేశం ఆగస్టు 18 న జరిగిన తెలంగాణ పోలీస్ కోకో సెలక్షన్ విభాగంలో జగిత్యాల జిల్లా పోలీసు శాఖ తరఫున పాల్గొని పంజాబ్ రాష్ట్రంలో జరిగే ఆలిండియా కోకో పోలీస్ క్రీడాలకు ఎంపిక కావడం జరిగింది. తెలంగాణ పోలీస్ శాఖ నుండి కోకో విభాగంలో ఆల్ ఇండియా పోలీస్ క్రీడలకు ఎంపికైనందుకు మల్లేశం ను ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.

# వ్యవసాయాభివృద్ధికి తక్షణ చర్యలు

### పంటలకు కనీస మద్దతు ధరల స్థిరీకరణ ముఖ్యం
### పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ వెల్లడి



**న్యూఢిల్లీ, డిసెంబర్19 :** వ్యవసాయ చట్టాలు తీసుకుని వచ్చినప్పుడు ప్రధాని మోడీ కనీసం ఏ ఒక్కరితోనూ చర్చించలేదు. దేశవ్యాప్తంగా నిరసనలు రావడంతో దానిని వెనక్కు తీసుకున్నారు. అప్పుడు చట్టంలోని మంచిని గానీ చెడును గానీ పార్లమెంటులో కనీసంగా అయినా చర్చించలేదు. ఈ క్రమంలో పంటలకు అందిస్తున్న కనీస మద్దతు ధరలకు (ఎంఎస్‌పి) చట్టబద్ధత కల్పించి అమలు చేయాలని వ్యవసాయం, పశుసంవర్ధకం, ఫుడ్ ప్రాసెసింగ్‌పై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని అన్నదాతలు, పలు రైతు సంఘాలు చాలా కాలం నుంచి డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఎంఎస్‌పిలకు చట్టబద్ధత కోరుతూ శంభు, ఖనౌరీ సరిహద్దుల వద్ద రైతులు ఆందోళన నిర్వహిస్తున్న సమయంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఈ సిఫారసు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి, జలంధర్ ఎంపీ చరణ్‌జిత్ సింగ్ చెన్నీ నేతృత్వంలోని కమిటీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయం, రైతుల సంక్షేమానికి సంబంధించిన గ్రాంట్ల డిమాండ్లపై లోక్‌సభకు తన తొలి నివేదికను అందజేసింది. నిజానికి మద్దతు ధరలతో పాటు, వ్యవసాయ రంగంలో అనేక సంస్కరణలు రావాల్సి ఉంది. రైతులకు మద్దుతతో పాటు, వ్యవసాయ ప్రోత్సాహకాలు అందాలి. అలాగే దేశంలో ఆహారధాన్యాల దిగుబడిని పెంచుకునేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే వీటి దిగుబడులు తగ్గించుకోవడం ద్వారా దేశీయంగా రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.దేశంలో వ్యవసాయ సంస్కరణలు, రైతుల సంక్షేమం కేంద్రంగా జరుగుతున్న చర్చలో ఎంఎస్‌పీల అమలు కేంద్ర బిందువుగా ఉన్నదని కమిటీ అభిప్రాయపడింది. ఎంఎస్‌పిలకు చట్టబద్ధత కల్పిస్తే దేశంలో రైతుల ఆత్మహత్యలను తగ్గించవచ్చునని పేర్కొంది. రైతులకు ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించడం, మార్కెట్‌లో నెలకొంటున్న అస్థిర పరిస్థితుల నుండి వారికి రక్షణ కల్పించడం, రుణ భారాన్ని తగ్గించడం ద్వారా ఆత్మహత్యల నుండి రైతులను కాపాడవచ్చు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని ఎంఎస్‌పిలకు చట్టబద్ధత కల్పించాలని కమిటీ సిఫారసు చేసింది. రైతుల ఇక్కట్లకు, ఆత్మహత్యలకు రుణభారమే కారణమని కమిటీ అభిప్రాయపడింది. అన్నదాతలు, వ్యవసాయ కార్మికుల రుణాలను మాఫీ చేసేందుకు ఓ పథకాన్ని ప్రవేశపెట్టాలని కేంద్రానికి సూచించింది. 2021–22, 2024–25 మధ్యకాలంలో వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖకు అధిక కేటాయింపులు జరిపినప్పటికీ కేంద్ర ప్రణాళికా వ్యయంలో ఈ శాఖ వాటా 3.53 శాతం నుండి 2.54 శాతానికి తగ్గిపోయిందని కమిటీ అందజేసిన గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉత్పాదకతను మెరుగుపరచడానికి వ్యవసాయానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కేంద్రాన్ని కమిటీ కోరింది. పిఎం –కిసాన్ పథకానికి అందిస్తున్న వార్షిక మద్దతును రూ.6,000 నుండి రూ.12,000కు పెంచాలని కూడా సిఫారసు చేసింది. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అందేలా చూడడానికి సాధ్యమైనంత త్వరగా జాతీయ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, దీనివల్ల వారికి లభించాల్సిన హక్కులు దక్కుతాయని కమిటీ తెలిపింది. ఇకపోతే గ్రామీణ ఉపాధి హామీ చట్టం వేతనాలు పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా లేవని పార్లమెంటరీ ప్యానెల్ తెలిపింది. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ ప్యానెల్ తన నివేదికను పార్లమెంట్ ఉభయ సభల్లో సమర్పించింది. ఈ పథకం కింద 2008 నుంచి చెల్లిస్తున్న వేతనాలపై ప్యానెల్ అధ్యయనం చేసింది. తక్కువ వేతనాలు, ఆలస్యంగా చెల్లింపులు చేయడం కార్మికుల్ని నిరుత్సాహపరుస్తుంది. మెరుగైన వేతనాలు ఇచ్చే ప్రాంతాలకు వలస, పనికోసం వెళ్లడానికి ప్రేరేపిస్తుందని ప్యానెల్ పేర్కొంది. ఉపాధి వేతనాల స్థిరీకరణ కోసం ఇప్పటి వరకూ బేస్ రేట్‌ను సవరించలేదని ప్యానెల్ విమర్శించింది.

# సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి



### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్

**కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** భారత కమ్యునిస్టు పార్టీ సిపిఐ శత జయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన జెండాలు ఎగురవేసి విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్ పిలుపునిచ్చారు.గురువారం రోజున రామడుగు మండలం దేశారాజుపల్లి, వెూతె, గుండి గ్రామాల్లో సిపిఐ సభ్యత్వ పునరుద్దరణతో పాటు నూతన సభ్యుల నమోదు కార్యక్రమం చేపట్టి కార్డుల పంపిణి చేశారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ దేశంలో సిపిఐ పార్టీ ఏర్పడి 99 సంవత్సరాలు పూర్తి చేసుకొని 100 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అన్ని గ్రామాల్లో పల్లెల్లో పండుగ వాతావరణంలో పార్టీ జెండాలు ఎగురావేయాలని చేయాలని అన్నారు .శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని పార్టీ చేసిన పోరాటాలను,త్యాగాలను ,సాధించిన విజయాలను ప్రజలకు వివరించడానికి సెమినార్లు,పబ్లిక్ మీటింగ్ లు, ర్యాలీలు నిర్వహించి నూతన ఆలోచనలతో ఉన్న యువతను ఆకట్టుకుని పార్టీ బలోపేతం కోసం కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు.దేశానికి స్వాతంత్ర్యం రాకముందే రాజకీయ పార్టిగా ఈ దేశంలో ఆవిర్భవించిన ఏకైక పార్టీ రాజకీయ పార్టీ సిపిఐ మాత్రమేనని,స్వాతంత్ర్య పోరులో పాల్గొని వేలాది మంది కార్యకర్తలను ప్రాణత్యాగం చేసిందని కొనియాడారు. ఇదే కాకుండా పార్టీ క్షేత్ర స్థాయి లో పని చేసే పారిశుధ్య కార్మికుల నుండి మొదలుకొని విమానాల్లో పనిచేసే ఏర్ హోస్ట్ వరకు వారి సమస్యల పరిష్కారం కోసం కార్మిక సంఘాల్ని నిర్మించి,కోట్లాది మంది ప్రజలు, కార్మికుల కోసం అశేష త్యాగాలు చేసి హక్కులు సాధించిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. కేంద్రంలో మతం ముసుగు లో ఫాసిస్టు పాలన చేస్తున్న బిజెపి భావజాలాన్ని ఓడిద్దామన్నారు అనేక అభద్దాల తో ప్రజల్ని మోసం అధికారం లోకి వచ్చిన బిజెపి ప్రజా సమస్యలను పరిష్కారం చేయటంలో పూర్తిగా వైఫల్యం చెందారు.కొద్ది మంది కార్పొరేట్ దోపిడి దారులకు దేశ సంపదను కట్టబెడుతున్నారు. .ప్రశ్నించిన గొంతులను నొక్కుతూ,అక్రమ కేసులు పెడుతున్నారు.ఈ మధ్య జరిగిన ఎన్నికల్లో బిజెపి నాయకులు,భావోద్వేగ రాజకీయాలు చేసి మత మైనార్టీ ల పట్ల విద్వేష ప్రసంగాలు చేసి ఎన్నికల్లో లబ్ధి పొందారు. 75 ఏళ్ల స్వాతంత్ర్యం తరువాత కూడా ఇప్పటికీ ప్రజలకు కనీస అవసరాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భావాజాల పరంగా సాంస్కృతిక రంగంలో అదే విధంగా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారాన్ని పెద్ద ఎత్తున ప్రచారాన్ని చేస్తున్నారు.తమ సంస్కృతి మాత్రమే గొప్పదని .వేరే వాళ్ళ మతాల వారి వలన మనకు ప్రమాదం పొంచి ఉందని మైండ్ గేమ్ ఆడుతున్నారు.ఇలాంటి ఫాసిస్ట్ ఆలోచన ఉన్న బీజేప ప్రచారాన్ని ప్రతి కార్యకర్త తిప్పి కొట్టాలని సృజన్ కుమార్ పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గోడిశాల తిరుపతి గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉమ్మెంతుల రవీందర్ రెడ్డి, మచ్చ రమేష్,నాయకులు మహబబ్,సాజీద్, మోజెష్, నర్సయ్య,లక్ష్మణ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా తీరుతో ఫైబర్‌నెట్ దివాళా

### సంస్థ ఛైర్మన్ జీవీ రెడ్డి వెల్లడి

**అమరావతి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** వైకాపా ప్రభుత్వం తీరుతో ఏపీ ఫైబర్‌నెట్ (ఏపీఎస్‌ఎఫ్‌ఎల్) ప్రస్తుతం దివాళా అంచున ఉందని ఆ సంస్థ ఛైర్మన్ జీవీ రెడ్డి అన్నారు. దర్శకుడు రాంగోపాల్ వర్మకు అప్పటి అధికారులు అక్రమంగా రూ.2.10కోట్లు చెల్లించారని చెప్పారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో జీవీ రెడ్డి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరలకు ఇంటర్నెట్ సేవలను అందించడమే లక్ష్యంగా 2016లో సీఎం చంద్రబాబు దీన్ని ప్రారంభించారన్నారు. 2019 నాటికి 24వేల కి.మీ మేర కేబుల్ వేసి 10లక్షల కనెక్షన్లు ఇచ్చామని తెలిపారు. ఇవాళ ఆ సంఖ్య 5లక్షలకు పడిపోయింద న్నారు. 'ఏపీ ఫైబర్‌నెట్ సంస్థలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. గత ప్రభుత్వం కేబుల్ ఆపరేటర్లను వేధింపులకు గురిచేసింది. అప్పటి ఎండీ మధుసూదన్ అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. వైకాపా నేతల అక్రమాలు బయటపడకుండా కీలక దస్త్రాలు మార్చేశారు. కీలక డాక్యుమెంట్లను వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డికి ఓ మహిళా ఉద్యోగి చేరవేశారు. మెను ఉద్యోగం నుంచి తొలగించాం. అనవసర ఖర్చులు తగ్గించుకుని నిధులు సమీకరించుకుంటాం. 'వ్యూహం' సినిమాను ÷బైర్‌నెట్‌లో టెలికాస్ట్ చేసి అక్రమంగా దర్శకుడు రాంగోపాల్‌వర్మ (ఆర్జీవీ)కి చెల్లింపులు చేశారు. ఎక్కడా లేనివిధంగా అప్పటి అధికారులు వ్యవహరించారు. ఆ సినిమాకు 18 లక్షల వ్యూస్ వస్తే రూ.2లక్షలు చెల్లించాల్సి ఉండగా రూ.2.10 కోట్లు ఇచ్చారు' అని జీవీ రెడ్డి వివరించారు.

# అమిత్ షా పై ఎస్సీ ,ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### కేంద్ర హోం శాఖ మంత్రి నుండి తొలగించాలి
### కోరుట్లలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

**కోరుట్ల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయాలని, వెంటనే ఆయనను మంత్రి పదవి నుంచి తొలగించాలని మాల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు ఘన నివాళులర్పించారు. అనంతరం జాతీయ రహదారిపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన పార్లమెంటులో అవగాహన లేని మనువాదుల మాటలు మాట్లాడిన అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం కోరుట్ల పోలీస్ స్టేషన్లో అమిత్ షా పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అహంకారపూరిత మాటలను పార్లమెంటులో అమిత్ షా మాట్లాడారని ఆరోపించారు. అంబేద్కర్ ..అంబేద్కర్... అంటూ ఆయన పేరు తీయడం ఓ పేషన్ అయిపోయిందని అదేవిధంగా దేవుని పేరు తెలిస్తే పుణ్యం వస్తుందని అని మనువాదు మాటలు మాట్లాడడం సరికాదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని ఉద్దేశంతో ఉందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే పదవులను అన్ని రాజకీయ పార్టీల నాయకులు అనుభవిస్తున్నారన్నారు. అంబేద్కర్ను అవమానపరిచే విధంగా మాట్లాడిన అమిత్ షా పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆయనను కేంద్ర హోం శాఖ మంత్రి పదవి నుండి తప్పించి దేశ దళిత సామాజిక వర్గానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, రాస భూమయ్య, బద్ది మురళీధర్ ,దుంపల రాజనర్సయ్య, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, భూపెల్లి నగేష్ , గురువంతులు నారాయణ ,మాల సంఘ పట్టణ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, సామ ల వేణుగోపాల్, గంగారెడ్డి, రాజశేఖర్, శంకర్ రాజేందర్, మురళి, శేఖర్, సురేష్, లింగం, రామిండ్ల రాంబాబు ,మండలంలోని వివిధ గ్రామాల సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.



బనగానపల్లె (నంద్యాల) : రైతులు రబీలో సాగుచేసిన పప్పు శనగ కు ఎండు తెగులు రావడంతో శనగ పంట చనిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బనగానపల్లె నియోజకవర్గం లో రబీలో పప్పు శనగ పంటను రైతులు అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. బనగానపల్లె మండలం లో 6,250 ఎకరాలు, కోవెలకుంట్ల మండలంలో 19,145 ఎకరాలు, సంజామల మండలంలో 22,780 ఎకరాలు, కొలిమిగుండ్ల మండలంలో 11,895 ఎకరాలు, అవుకు మండలంలో 4,625 ఎకరాలలో పప్పు శనగ పంటను రైతులు సాగు చేశారు. పప్పు శనగ విత్తనం వేసే సమయంలో అధిక వర్షాల వల్ల తేమ ఆరక రైతులు ఆలస్యంగా శనగ పంటను సాగు చేశారు. పెంగల్ తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షానికి శనగ పంటలో ఎండు,మొదులు కుళ్ళు తెగులు, వేరు కుళ్ళు తెగులు ఆశించి పంట ఎండిపోతుందని రైతులు తెలిపారు . సేద్యానికి , విత్తనాలు, రసాయనిక ఎరువులు క్రిమిసంహారక మందులు కలుపు నివారణకు ఎకరానికి రూ 20వేలు పెట్టుబడి అయిందని రైతులు తెలిపారు కౌలు రైతులు అదనంగా మరో 10 నుండి 15వేలు కౌలు చెల్లించి శనగ పంటను సాగు చేశారు. గత సంవత్సరం తీవ్రవర్షాభావ పరిస్థితిల వల్ల శనగ పంట వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. పెట్టుబడులు కూడా దక్కలేదని, ఈ సంవత్సరం శనగ పంటను సాగు చేశారు. మొదట శనగ పైరు చేస్తున్నారు శనగ పంటకు మొదలుకుళ్ళు తెగులు ఆశించి మొక్కలు చనిపోతున్నట్లు రైతులు తెలిపారు. రసాయనిక ఎరువుల మోతాదు మించు వాడడం, వాతావరణం అనుకూలించక పోవడంతో శనగ పంటకు ఎండు, వేరుకుళ్ళు తెగులు ఆశించి పంట ఎండిపోయి చనిపోతుండంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. తెగుళ్లతో పంట పూర్తిగా దెబ్బతిందని రైతులు తెలిపారు. తెగుళ్లతో శనగ పంట ఎండిపోతుంది– సురేష్ కుమార్ రెడ్డి, రైతు ,టంగుటూరు( 18 బిపిఎల్ 3) ఎండు, వేరు కుళ్ళు తెగులుతో శనగ పంట చనిపోతుందని టంగుటూరు గ్రామానికి చెందిన రైతు సురేష్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎన్ని మందులు పిసికారి చేసినా తెగులు తగ్గడం లేదని తెలిపారు. సస్య రక్షణ చర్యలతో ఎండుకుళ్ళు తెగులు నివారణ –సుబ్బారెడ్డి వ్యవసాయ అధికారి (18 బిపిఎల్ 4) శనగ పైరు లో ఎండు తెగులు నివారణకు రైతులు సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి తెలిపారు. ఇటీవల కురిసిన తుఫాన్ ప్రభావంతో శనగ పంట లో ఎండు ,మొదలుకుళ్ళు, వేరు కుళ్ళు తెగులు ఆశించాయని తెలిపారు. వీటి నివారణకు సాప్ పౌడర్ లేదా హెక్సా కోనాజోల్ మందు కలిపి పిచికారి చేయాలన్నారు .తెగులు సోకిన మొక్కలను పీకి వేసి ఆ ప్రదేశంలో సాప్ పౌడర్ కలిపిన నీళ్లను భూమిలో పోయడం వల్ల తెగులు వ్యాప్తిని తగ్గించవచన్నారు.

**తాండూర్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** తాండూరు మండలం బోయపల్లి గ్రామం హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో అయ్యప్ప పడిపూజ మహోత్సవ కార్యక్రమాన్ని గురుస్వామి సూర్య భాస్కర్ శర్మ ,సాయి కిరణ్ శర్మ మంత్రోచరణలతో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు గ్రామస్తుల సహకారంతో సామూహికంగా మహా పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు .వినాయక, సుబ్రహ్మణ్యం ,అయ్యప్ప స్వామి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామియే శరణం అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణంతో ఆ ప్రాంగణమంతా శరణు ఘోష తో మార్మోయింది .భక్తి పాటలతో భజన బృందం సభ్యులతో అయ్యప్ప స్వాములు పేట తుళ్ళి నృత్యాలతో పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది .గ్రామానికి చెందిన గురు స్వామి పిడుగు సత్యనారాయణ శిష్య బృందం తో పాటు గ్రామస్తులు సహకారంతో అయ్యప్ప పడిపూజ మహోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరగగా ఈ పూజా కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చిన అయ్యప్ప స్వామి దీక్ష స్వాములతో పాటు భక్తులకు పూజా కార్యక్రమం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలతోపాటు అల్పాహారం కూడా అందించారు.

# సంక్రాంతి నుంచి మరో రెండు హామీలు



**నిజామాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** సంక్రాంతి వస్తోంది. సంబరాలు తెస్తోంది. ఎటు చూసినా గ్రామాలు సందడి సందడిగా కనిపిస్తాయి. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ ఆనందమయ క్షణాల్లో ఉంటారు. అటువంటి సంక్రాంతి సంబరాలకు తెలంగాణ సర్కార్ సరికొత్త పథకాలతో సందడి చేయనుంది. సంక్రాంతి అంటేనే సందడి.. సంబరం.. అందుకే సీఎం రేవంత్ రెడ్డి, పేదల కుటుంబాల్లో కూడా ఆ సంబరాన్ని తెచ్చేందుకు పెద్ద ప్లాన్ వేశారు.తెలంగాణ సర్కార్ ఏడాది పాలనలో ఏం చేసిందంటే.. చాలానే చేసిందంటున్నారు ప్రజలు. అందుకు ఉదాహరణే మొన్న జరిగిన ప్రజా విజయోత్సవాలు. ఏడాది కాలంలో మహిళలకు ఫ్రీ బస్, సుమారు 55 వేల ఉద్యోగాలు, రుణమాఫీ, గృహ జ్యోతి, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, గురుకులం విద్యార్థులకు మెనూ మార్పు, మూసీ ప్రక్షాళన, ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, సింగరేణి కార్మికులకు బోనస్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలకు శ్రీకారం చుట్టారు.సంక్రాంతికి తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా వినూత్న పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. అందులో ప్రధానంగా భూమి లేని పేదలకు ఆర్థిక చేయూత అందించేందుకు సీఎం రేవంత్ సర్కార్, దేశంలో ఎక్కడా లేని విధంగా సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. భూమి ఉంటే సాగుతో ఆదాయం అందుతుంది. అదే లేని వారి పరిస్థితి ఎట్లా అంటూ ఆలోచించిన ప్రభుత్వం, వారికి ఏడాదికి రూ. 12 వేలు అందించేందుకు సిద్ధమవుతోంది. డిసెంబర్ 28న ఈ పథకానికి తొలి ఆడగు పడనుంది.అలాగే ఏ పథకం వర్తించాలన్నా రేషన్ కార్డు అవసరం. అర్హత ఉండి రేషన్ కార్డు లేని ఎన్నో కుటుంబాలు ఉన్నాయి. ప్రభుత్వాలు మారినా ఇటువంటి వారికి మాత్రం రేషన్ కార్డు లేదన్నది వాస్తవం. అందుకే సంక్రాంతి పండుగ తర్వాత సుమారు 30 లక్షలకు పైగానే రేషన్ కార్డులను ప్రభుత్వం అందించనుంది. దీనితో ఎన్నో పేద కుటుంబాలకు మేలు జరగనుంది. ఇటీవల నిర్వహించిన కుటుంబ సర్వే ద్వారా, రేషన్ కార్డు లేకుండా ఇబ్బందులకు గురవుతున్న వారి పరిస్థితి ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.అంతేకాదు సంక్రాంతి అంటేనే పాడిపంటల పండుగని కూడా చెబుతారు. అటువంటి పండుగకు రైతన్నలలో చిరునవ్వులు చిందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టనున్నారు. ఏడాదిలో రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం, రైతు బంధు కూడా విడుదల చేయడం రైతన్నలకు అసలు సంక్రాంతి అంటే ఇదే అనే తరహాలో పథకం వరంగా మారనుంది.ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మాటలు కాదు పాలన చేతల్లో చూపిస్తామంటూ ప్రకటించారు. గత పాలకులు దోచుకున్నారు.. దాచుకున్నారు. కానీ ఇందిరమ్మ రాజ్యంలో వాటికి చోటు లేదు. ప్రజా సంక్షేమమే మా ధ్యేయమంటూ సీఎం చెప్పారు. సేమ్ టు సేమ్ అలాగే సీఎం రేవంత్ రెడ్డి, ప్రజా పాలనకు కట్టుబడి సంక్రాంతికి వరాల జల్లు కురిపిస్తుండడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఫెడ్ దెబ్బకు భారీగా పడిపోయిన రూపాయి

## డాలర్‌తో పోలిస్తే 85కు చేరిన విలువ

## దిగుమతులు, విద్యార్థులపై తీవ్ర ప్రభావం

**ముంబయి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** మరోమారు రూపాయి విలువ దారుణంవగా పడిపోయింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే 85కు చేరుకుంది. ఇంతగా పతనం కావడం ఇదే మొదటిసారి. దీంతో దిగుమతులు, విదేశాలకు వెళ్లే విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడనుంది. మన దేశ కరెన్సీ రూపాయి విలువ భారీగా క్షీణించింది. అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 85 స్థాయిని దాటింది. ఈ మార్కును దాటడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించినప్పటికీ.. 2025లో వడ్డీ రేట్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తామని పేర్కొనడం మన రూపాయితో పాటు, వర్ధమాన దేశాల కరెన్సీలపై ఒత్తిడి పెంచింది. ఈక్రమంలోనే బుధవారం నాటికి 84.94గా ఉన్న రూపాయి మారకం విలువ గురువారం ఉదయం 85.06 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరింది. భౌగోళిక రాజకీయ పరిణామాలు, దేశీయ పరిణామాల కారణంగా గత కొంతకాలంగా రూపాయి ఒత్తిడిని ఎదుర్కొంటోంది. దేశీయంగా వృద్ధి నెమ్మదించడం, వాణిజ్య లోటు పెరగడం, దేశీయంగా పెట్టుబడులు సన్నగిల్లడం వంటి కారణాలతో రూపాయి విలువ క్షీణించింది. అదే సమయంలో అమెరికా డాలరు మరింత బలపడడం, అక్కడ బాండ్ రాబడులు పెరగడం కూడా మరో కారణం. తాజాగా వడ్డీ రేట్ల కోత విషయంలో దూకుడు ఉండకపోవచ్చన్న ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్ వ్యాఖ్యలు రూపాయి విలువ పతనానికి దారితీసింది. రూపాయితో పాటు కొరియన్ వోన్, మలేసియన్ రిగింట్స్, ఇండోనేషియా రూపాయి విలువలు కూడా స్వల్పంగా పతనమయ్యాయి. రూపాయి విలువ పతనమైతే ఉన్నత



చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులపై భారం పడుతుంది. ఇక్కడినుంచి నగదును డాలర్లలోకి మారిస్తే.. మరిన్ని ఎక్కువ రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది. మనం దిగుమతి చేసుకునే చమురుకు కూడా డాలర్లలోనే చెల్లింపులు చేస్తుంటాం. దీనివల్ల ఖజానాపై భారం పడుతుంది. అయితే, దేశీయ ఐటీ, ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తుంటాయి. వాటికి డాలర్లలో చెల్లింపులు జరుగుతుంటాయి. తద్వారా రూపాయి విలువ పతనంతో ఆ కంపెనీలకు లాభం చేకూరుతుంది.

## మదనపల్లెలో జడ్జి బంగాళాలో శ్రీగంధం చెట్ల నరికివేత

**మదనపల్లె యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** మదనపల్లె జడ్జి బంగళాలో బుధవారం అర్ధరాత్రి వేళ గుర్తుతెలియని వ్యక్తులు నాలుగు శ్రీగంధం చెట్లను నరికివేశారు. గురువారం ఉదయం గమనించిన మదనపల్లె సెకండ్ ఏడిజె కోర్టు అబ్రహం వెంటనే డీఎస్పీ కొండయ్య నాయుడుకు ఫిర్యాదు చేశారు. స్పందించిన డిఎస్పీ, సిఐ ఎరిసావల్లి, ఎస్ఐ వెంకటశివ జడ్జి బంగ్లాకు చేరుకున్నారు. బంగ్లాలో శ్రీగంధంచెట్ల నరికివేతను పరిశీలించారు. వివరాలు తెలుసుకుని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు..

## తిరుమలలో భక్తులకు మధ్య వ్యత్యాసం మంచిది కాదు : శ్రీనివాస్‌గౌడ్



**తిరుమలడి యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** తిరుమలకు వచ్చే భక్తుల మధ్య వ్యత్యాసం చూపిస్తే అది మంచి పద్ధతి కాదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం శ్రీనివాస్‌గౌడ్ తిరుమలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయం బయట ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో అవలంభిస్తున్న వైఖరిని తప్పుబట్టారు. దర్శనాలు, గదుల కేటాయింపులో తెలంగాణ భక్తులను నిర్లక్ష్యం చేస్తుందని ధ్వజమెత్తారు. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఏకైక అనుసంధానం తిరుమలేనని పేర్కొన్నారు. గడచిన పది సంవత్సరాల తరువాత ఇరురాష్ట్రాల ప్రజలను టీటీడీ సమానంగా చూడడం లేదని ఆరోపించారు. తిరుమలలో సామాన్యులకు, రాజకీయ నాయకులకు, వీఐపీలకు ఇచ్చే గౌరవంలో చాలా వ్యత్యసం కనబడుతుందని విమర్శించారు. అనుభవం ఉన్న చంద్రబాబు వీటిని గుర్తించి సరిచేయవలిసి అవసరం ఉందని సూచించారు. తెలంగాణలో ఎక్కువగా లబ్దిపొందింది ఆంధ్రవారేనని, కాంట్రాక్టర్లు, బిల్డర్లు వాళ్లే ఉన్నారని, ఆర్థికంగా బలపడ్డవారిలో ఆంధ్రవారే ఎక్కువగా ఉన్నారని వెల్లడించారు.

# 20 వేల కోట్లు దాటేసిన మద్యం ఆదాయం



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** తెలంగాణలో మద్యం విక్రయాలతో ప్రభుత్వ ఖజానాకు 8 నెలల్లో రూ.20,903.13 కోట్ల ఆదాయం సమకూరినట్లు అబ్కారీ శాఖ వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నవంబరు వరకు ఎక్సైజ్ శాఖకు మద్యం అమ్మకాలపై రెవెన్యూ రూపేణా రూ.10,285.58 కోట్లు విలువ ఆధారిత పన్ను రూపంలో రూ.10,607.55 కోట్లు వచ్చినట్లు ఎక్సైజ్ శాఖ అసెంబ్లీలో ప్రకటించింది.తెలంగాణ శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు కేపీ వివేకానంద, హరీశ్ రావు, కౌశిక్ రెడ్డి, అనిల్ జాదవ్‌లు అడిగిన ప్రశ్నలకు అబ్కారీ శాఖ సమాధానం ఇచ్చింది. బెల్టు షాపులు ఎన్ని ఉన్నాయని సభ్యులు అడిగిన ప్రశ్నకు.. రాష్ట్రంలో బెల్ట్ షాపులకు సంబంధించి ఎలాంటి ప్రస్తావన లేదని ఎక్సైజ్ శాఖ ప్రకటించింది.అక్రమ మద్యం విక్రయాలను కట్టడి చేస్తున్నామని, ఎక్సైజ్ చట్టాల ప్రకారం ఎప్పటికప్పుడు అనధికారిక మద్యం విక్రయా లపై కేసులు నమోదు చేస్తున్నామని సభలో ప్రకటించింది. ఈ ఏడాది జనవరి నుంచి నవంబరు నాటికి అనధికారిక విక్రయాలపై 6,915 కేసులు నమోదు చేశామని వివరించారు. ఈ కేసుల్లో 6,728 మందిని అరెస్టు చేయడంతో పాటు 74,425 లీటర్ల మద్యం 353 వాహనాలను జప్తు చేసినట్లు వెల్లడించారు. మద్యపాన దుష్ప్రభావాలు, మత్తు పదార్థాల దుర్వినియోగంపై తెలంగాణలో 735 అవగాహన సదస్సులు నిర్వహించారు.2023–24 ఆర్థిక సంవత్సరంలో మద్యం విక్రయాలతో ఏపీలో ఎక్సైజ్ శాఖకు దాదాపు 36వేల కోట్ల రుపాయల ఆదాయం సమకూరింది. అన్ని రకాల ఖర్చులు మినహాయించగా దాదాపు రూ.30వేల కోట్లకు పైగా ఆదాయం ప్రభుత్వానికి లభించింది. 2019–24 మధ్య ఏపీలో మద్యం ధరల్ని గణనీయంగా పెంచడంతో పాటు ప్రభుత్వమే నేరుగా మద్యం దుకాణాలను నిర్వహించడంతో ప్రభుత్వానికి భారీగా ఆదాయం లభించింది.అక్టోబర్ 16 నుంచి ఏపీలో ప్రైవేట్ మద్యం దుకాణాలు ప్రారంభం అయ్యాయి. అక్టోబర్ 16 నుంచి డిసెంబర్ 9 వరకు రూ.4,677 కోట్ల వ్యాపారం జరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి. 55 రోజుల వ్యవధిలో 61.63 లక్షల కేసుల లిక్కర్, 19.33 లక్షల కేసుల బీర్లు విక్రయించినట్టు ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. వైసీపీ హయాంలో ప్రభుత్వమే స్వయంగా మద్యం షాపులు నిర్వహించింది. అయితే కూటమి సర్కార్ ఆ విధానానికి స్వస్తి పలికింది. రెండేళ్ల పాటు అమల్లో ఉండే కొత్త మద్యం పాలసీని తీసుకొచ్చిన కూటమి ప్రభుత్వం...ప్రైవేట్ లిక్కర్ షాపులకు టెండర్లు పిలిచి 3,300 లిక్కర్ షాపులు ఏర్పాటు చేసింది.రాష్ట్ర వ్యాప్తంగా 3,300 లిక్కర్ దుకాణాల టెండర్ల రూపంలో ప్రభుత్వానికి దాదాపు రూ.2,000 కోట్ల ఆదాయం సమకూరింది. అక్టోబర్ 16వ తేదీ నుంచి నూతన మద్యం షాపులు ప్రారంభం అయ్యాయి. అయితే నిబంధనల ప్రకారం షాపులు పాడుకున్న యజమానులకు 20 శాతం కమిషన్ ఇవ్వాలి. అయితే ఇంకా పాత మద్యవే విక్రయిస్తున్నట్లు చెబుతున్న ఎక్సైజ్ శాఖ...కమిషన్ తక్కువగా ఇస్తుంది. ఇప్పటికైనా 20 శాతం కమిషన్ ఇవ్వాలని మద్యం షాపుల యజమానుల నుంచి ఒత్తిడి వస్తుంది.20 శాతం కమిషన్ ఇవ్వకుంటే నష్టాలు వస్తాయని మద్యం దుకాణాలు యజమానులు చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైన్ షాపులు, బార్లలో కలిపి అక్టోబర్ 16వ తేదీ నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు రూ.4,677 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. రానున్న రోజుల్లో లిక్కర్ సేల్స్ మరింత పెరిగే అవకాశం ఉంది. క్రిస్టమస్, సంక్రాంతి సీజన్ కావడంచో లిక్కర్ సేల్స్ మరింత పెరుగుతాయని అంచనా వేస్తున్నారు.

## సముద్రంలో ఫెర్రీని ఢీకొట్టిన నేవి స్పీడ్ బోటు 13 మంది మృతి

ముంబాయి, **యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** ముంబై దగ్గర అరేబియా సముద్రంలో జరిగిన పడవ ప్రమాదం జరిగింది. ఒక నేవీ స్పీడ్ బోట్ వేగంగి వచ్చి గేట్ వే ఆఫ్ ఇండియా నుంచి ఎలిఫెంటా దీవులకు పర్యాటకులతో వెళ్తున్న ఫెర్రీని ఢీకొట్టింది. దీంతో ఫెర్రీ సముద్రంలో మునిగిపోయింది. ఘటనలొఓ పదమూడు మంది మృతి చెందారు. నేవీ బోట్ లో ఐదుగురు వుండగా ఫెర్రీలో 110మంది ప్రయాణికులు వున్నారు. మృతుల్లో ముగ్గురు నేవి సిబ్బంది వున్నారు. 101 మందిని కాపాడినట్లు అధికారులు తెలిపారు. నేవీ బోటు మరమత్తుల అనంతరం పరీక్షలు చేస్తుండగా అదుపు తప్పినట్లు నేవీ ప్రకటించింది.పడవ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రధాని మోదీ ?2లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి ?50,000 చొప్పున ఇవ్వనున్నట్లు ప్రకటించారు.నౌకా దళం, కోస్ట్ గార్డు సహాయక చర్యలు చేపట్టాయి. పదికొండు నేవి బోట్లు, మెరైన్ పోలీసుల మూడు బోట్లు బాధితులను రక్షించాయి.



**కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** వస్త్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సిరిసిల్ల నేతన్నలకు ఉపాధి దొరికింది. సాంచల్ బంద్ అయి ఉపాధి కరువై ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్న నేతన్నకు తమిళనాడు బాసటగా నిలిచింది. పొంగల్ చీరల ఆర్డర్ ఇచ్చి నేతన్నకు చేతినిండా పని కల్పించింది. వస్త్ర పరిశ్రమ నిలయమైన సిరిసిల్ల సాంచల చప్పుడుతో సందడిగా మారింది.ఏడాది కాలం ఉపాది లేమితో సిరిసిల్ల నేత కార్మికులు కొట్టుమిట్టాడుతున్నారు. వారికి కాస్త ఊరటనిచ్చేలా తమిళనాడు ప్రభుత్వం భారీ ఆర్డర్ ఇచ్చింది. వచ్చే నెల జనవరి లో జరిగే పొంగల్ పండుగను తమిళ ప్రజలు వైభవంగా జరుపుకుంటారు. అక్కడి ప్రభుత్వం మహిళలకు పొంగల్ కానుకగా చీరలను అందజేయనుంది. అందుకు కావాల్సిన చీరల ఆర్డర్ ను తమిళ ప్రభుత్వం సిరిసిల్ల నేతన్నలకు ఇచ్చింది. దీంతో నేతన్నలకు చేతినిండా పని దొరికింది. తమిళనాడు చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నల ఇంటా ముందస్తు సంక్రాంతి శోభ సంతరించుకుంది.తమిళనాడు ప్రభుత్వం ప్రతి సంవత్సరం సంక్రాంతి (పొంగల్) పండుగకు పేదలకు చీరలను పంపిణీ ఉన్నాయి. ఇవి తమిళనాడు లోని తిరుపూర్, కోయంబత్తూర్, సేలం, ఈరోడ్ ప్రాంతాల్లోని మరమగ్గాలకు ఆర్డర్లు ఇవ్వగా.. సమయం తక్కువగా ఉండడంతో పండుగకు సకాలంలో చీరలు కావాలని టెండర్ల ద్వారా సిరిసిల్ల కు ఆర్డర్లు ఇచ్చారు.11 లక్షల మీటర్ల చీరల బట్ట ఉత్పత్తి అర్డర్లు (సుమారు 2 లక్షల చీరలు) రావడంతో నేత కార్మికులకు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడు చీరలు ఉత్పత్తి చేయడం ద్వారా నెల రోజులపాటు కార్మికులకు ఉపాధి లభిస్తుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడు తరహాలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని నేతన్నలను ఆదుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా కోటి 30 లక్షల చీరెలు ఆర్డర్లు ఇచ్చి ఆదుకోవాలని పాలిస్టర్ బట్ట తయారు చేస్తే కనీస గిట్టు బాటు కావడం లేదని ప్రభుత్వమే కార్మికులను ఆదుకోవాలని కోరుతున్నారు.తమిళనాడు ప్రభుత్వానికి అవసరమైన చీరల ఉత్పత్తితో సిరిసిల్లతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో చీరల సందడి నెలకొంది. సిరిసిల్లతోపాటు చంద్రంపేట, తంగళ్ళపల్లి, రాజీవ్ నగర్, గంగాధర మండలం గర్షకుర్తి ప్రాంతాల్లో తమిళనాడు చీరల ఉత్పత్తి చేస్తూ నేతన్నలు ఉపాధి పొందుతున్నారు. ఒక్క మీటరు బట్ట నేసి ఇస్తే రూ.6 ఇస్తున్నారు. అదే లేబర్ కు ప్రతీ మీటరుకు రూ.2.50 చెలిస్తారు. సాంచాలపై ఉత్పత్తి చేసిన బట్ట ఆధారంగా ఆసామికి, కార్మికుడికి కూలి లభిస్తుంది.సిరిసిల్లలో గతంలో తెల్లని పాలిస్టర్ బట్టను మాత్రమే ఉత్పత్తి చేసే నేత కార్మికులు పవర్ లూమ్స్ పై టెక్నాలజీ జోడించి వివిధ డిజైన్ లో బతుకమ్మ చీరలను ఉత్పత్తి చేసే స్థాయికి ఎదిగారు. మగ్గాలకు జకార్డ్, దాబీలను అమర్చుకొని కొంగు, చీరల బార్డర్, అంచుల్లో రకరకాల పలు రంగులను కలిపి అందమైన చీరలు నేశారు. దీంతో ఇప్పుడు సిరిసిల్ల వస్త్రానికి నవ్యత, నాణ్యత అదనుపు ఆకర్షణగా నిలుస్తున్నాయి. త్వరలో మహిళా సంఘాల కు చీరలు పంపిణీ చేస్తామని తెలిపిన తెలంగాణ ప్రభుత్వం సిరిసిల్లలోనే ఆ చీరలను నేయించే సన్నాహాలు జరుగుతున్నాయి.

మరియు స్నేహలత అన్నారు గురువారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షి టీం ఇంచార్జ్ మల్లన్న ఆధ్వర్యంలో రామగిరి మండల్ బేగంపేట్ గ్రామం లోని జడ్పీహెచ్ఎస్హై స్కూల్ విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై ... కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. మరియు ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యుడు సురేష్, భరోసా టీమ్, హెడ్ మాస్టర్ ఎం. రాంకిషనరావు ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ని అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా ను..

# మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

*-దళిత ప్రజా సంఘాల డిమాండ్*

*-మంథనిలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన దళిత ప్రజా సంఘాల నాయకులు*





**మంథని యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** మొన్న జరిగిన పార్లమెంట్ సెషన్ లో భారత రాజ్యాంగం రాసినటువంటి బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా యావత్ భారత దేశ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ మంథని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం దళిత ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రపంచ దేశాల కు దిక్సూచి లాగా రాజ్యాంగ రచన చేసి మన భారత దేశ లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర సామ్యవాద సెక్యులర్ దేశంగా భారతదేశ ఉండాలని రాజ్యాంగ రచన చేస్తే నిండు పార్లమెంట్ లో అంబేద్కర్ పేరు పదేపదే అనడం ఒక ఫ్యాషన్ అయిపోయిందని అదే దేవుని పేరు తెలిస్తే ఏడు జన్మల పుణ్యం వస్తుందని దేశంలో మత చాందసవాదులు మనుధర్మ శాస్త్ర వాదులు మాట్లాడే మాటలు మాట్లాడి రాజ్యాంగ నిర్మాత మహనీయుడు అంబేద్కర్ ని అవమానించడం అమిత్ షా అహంకారానికి నిదర్శనం అని అన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్య బద్దంగా ప్రజాప్రతినిధిగా ఎన్నికైన అమిత్ షా ప్రజాస్వామ్య దేశంగా రాజ్యాంగ పీఠికను అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించడం అంటే యావత్ దేశ ప్రజలను అవమానించి నట్టేనని కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కేంద్ర హెూం శాఖ మంత్రి అమిషా ని వెంటనే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని నాయకులు నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బూడిద తిరుపతి, బెజ్జంకి దిగంబర్, మంథని శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు కొయ్యల మొండి ప్రజాసంఘాల నాయకులు వేల్పుల సురేష్, విరుగురాల ప్రసాద్, బాబు రవి,ఉప్పట్ల మాజీ సర్పంచ్ బడికల నరసయ్య,పుట్టపాక మాజీ సర్పంచ్ కన్నూరి రవి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రింకల సురేష్,ఆర్ల సది తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార విస్తరణ, లాభార్జనపై మహిళలకు అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**సంక్రాంతి కంటే ముందు మహిళలకు**
**వ్యాపార నైపుణ్యంపై 2 రోజులు వర్క్ షాప్ నిర్వహించాలి**
**మహిళా మార్ట్, మహిళ శక్తి అమలుపై సంబంధిత**
**అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** వ్యాపార విస్తరణ, లాభార్జనపై మహిళలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మహిళా మార్ట్, ఇందిరా మహిళ శక్తి అమలుపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాలతో సమన్వయం చేసుకుంటూ స్వశక్తి మహిళా సంఘాలు తయారు చేసే సామాగ్రిలను అమ్మేందుకు మహిళా మార్ట్ ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయాలని, స్వశక్తి మహిళా సంఘాలు తయారు చేసే ప్రొడక్ట్ ప్యాకింగ్, వాటికి బ్రాండింగ్ కల్పించడంపై దృష్టి సారించాలని అన్నారు. మహిళా మార్ట్ లో విక్రయించే సామాగ్రి నాణ్యతతో ఉండాలని కలెక్టర్ తెలిపారు. వివిధ స్వశక్తి సంఘాల మహిళలు తయారు చేసే వస్తువులు విక్రయించే విధంగా మహిళా మార్ట్ తయారు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా లోగో, స్టిక్కరింగ్ డిజైన్ తయారు చేయాలని, మహిళా మార్ట్ ప్రత్యేకంగా తెలిసే విధంగా భవనానికి పెయింటింగ్స్ వేయించాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద మండలాల్లో వ్యాపారాలు నిర్వహించే మహిళా సంఘాలకు వ్యాపార విస్తరణ, లాభార్జనపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సంక్రాంతి కంటే ముందు మన జిల్లా కలెక్టరేట్ లో నూతనంగా యూనిట్లు ఏర్పాటు చేసిన 300 మహిళలకు అకౌంటింగ్ , వ్యాపార నైపుణ్యాలపై రెండు రోజుల పాటు అవగాహన కల్పించాలని అన్నారు. మహిళా శక్తి యూనిట్ లో గ్రౌండింగ్ తో పాటు అవి విజయవంతంగా నడిచేందుకు అవసరమైన సహాయ, సహకారాలు అందించాల్సిన బాధ్యత మనపై ఉంటుందని, దీని కోసం మహిళలకు వ్యాపార దృక్పథం, అధికంగా లాభాలు ఎక్కడి నుంచి రాబట్టాలనే ఆలోచనా సరళి వచ్చే విధంగా వర్క్ షాప్ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. వ్యాపారాలు చేసే సమయంలో ఎటువంటి అనుమతులు తీసుకోవాలి, పన్నులు ఎలా చెల్లించాలి మొదలు అంశాలు కూడా మహిళలకు వివరించాలని అన్నారు. తక్కువ రిస్క్ తో వ్యాపారాలు ఎలా చేయాలి వంటి అంశాలు మహిళలకు తెలియజేయాలని అన్నారు. మండలాల్లో బాగా నడవని యూనిట్లను గుర్తించి వాటిని బాగు చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి, ఇలాంటి అంశాలపై ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. గ్రామ స్వభావం ఏంటి, ఎటువంటి సామాగ్రి కొంటారు వంటివి ఆలోచించి వ్యాపారం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి. ఓ. సన్యాసయ్య, ఇంచార్జ్ ఎస్సీ కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరుద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# దుర్గ దేవి అమ్మ వారి వార్షికోత్సవం



**గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** గోదావరిఖనిలోని 1,3 ఇంక్లైన్ నందు శ్రీ దుర్గ దేవి అమ్మ వారి వార్షికోత్సవాల సందర్భంగా గురువారం నాడు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ఆర్జీ-1 ఏరియా జీఎం లలిత్ కుమార్ , సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజకార్యక్రమాన్ని నిర్వహించి ఉద్యోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ జిడికే 1,3 ఇంక్లైన్ నందు కొలువైన శ్రీ దుర్గ దేవి అమ్మవారు చల్లని దీవెనలతో అధికారులు అందరిమీదా కృప కటాక్షాలు ఉండాలని తెలిపారు.. ఇదే స్ఫూర్తితో అందరూ కలిసికట్టుగా ఐక్యతగా ఉంటూ కలిసి పనిచేసే సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అమ్మవారి అనుగ్రహం ప్రతి ఒక్క ఉద్యోగిపై ఉండాలని అదేవిధంగా సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏజంట్ 1 గ్రూఫ్ రమేష్, దాసరి వెంకటేశ్వర్ రావు, చంద్ర శేఖర్, నాగేశ్వర్ రావు, చిలక శ్రీనివాస్, ఏఐటీయుసి నాయకులు స్వామీ, మడ్డి ఎల్లయ్య, ఆరెల్లి పోషం, డిజియం పర్సనల్, కిరణ్ బాబు, మేనేజర్ రమేష్,, పర్సనల్ అధికారులు రవీందర్ రెడ్డి, సారంగపాణి హనుమంత రావు,శ్రవణ్ కుమార్, ఇక్బాల్ షరీఫ్ అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్ గురుకులంలో మరో విద్యార్థికి అస్వస్థత..



**కోరుట్ల యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో ఇటీవల విద్యార్థులు పాముకాటుకు గురవడం సంచలనంగా మారిన విషయం తెలిసిందే. అయితే ఆ ఘటనలు మరవక ముందే అదే పాఠశాలలో బుధవారం ఎనిమిదో తరగతి చదువుతున్న మరో విద్యార్థి అస్వస్థతకు గురి కావడంతో కోరుట్లలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో యాంటీ వీనామ్ ఇంజక్షన్ ఇచ్చి వైద్యం అందిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న డీఎంహెచ్వో కుమార్, ఆర్డీఓ శ్రీనివాస్ లు బుధవారం ఆస్పత్రిలో ఉన్న అఖిల్ అనే విద్యార్థి ఆరోగ్యం పై ఆరాతీసి ఎలాంటి అపాయం లేదని తెలిపారు. విద్యార్థి తల్లిదండ్రులు మాత్రం అది పాము కాటే అని ఆరోపించారు. కాగా తాజాగా గురువారం ఎనిమిదో తరగతి చదువుతున్న మరో విద్యార్థి బోడ యశ్వంత్ అస్వస్థతకు గురికావడంతో అలర్ట్ అయిన పాఠశాల సిబ్బంది కోరుట్లలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం యశ్వంత్ ఆరోగ్యం నిలకడగా ఉండగా చికిత్స పొందుతున్న విద్యార్థులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆస్పత్రికి చేరుకొని విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. తాజాగా గురువారం అస్వస్థతకు గురైన విద్యార్థి యశ్వంత్ పాము కాటుకు గురయ్యాడ లేదా ఏదైనా విషకీటకమా, మరేదైనా జరిగిందా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మౌలిక వసతులు తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి

## ప్రిన్సిపాల్ అందుబాటులో లేకపోవడంపై జిల్లా విద్యాశాఖ అధికారి ఆగ్రహం



**తాండూర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** తాండూర్ మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ పాఠశాల మరియు కళాశాల యొక్క మౌలిక వసతులను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో స్థానిక ప్రిన్సిపాల్ అందుబాటులో లేకపోవడంతో ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు . విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని బోధించే ఉపాధ్యాయులతో పాటు ప్రిన్సిపాల్ ఎల్లవేళలా స్థానికంగా అందుబాటులో ఉండాలన్నారు .జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు పాఠశాలలో అందుబాటులో ఉన్న గదుల సంఖ్య, మరుగుదొడ్లు స్నానపుగదులు వంట షెడ్ తదితర వాటిని పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు లభిస్తున్న వివిధ రకాల సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. అద్దె భవనంలో కొనసాగుతున్న ఈ పాఠశాలను సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం తాండూరు మండలానికి మంజూరు చేయడానికి గల అవకాశాలను పూర్తిస్థాయిలో అడిగి తెలుసుకుని పరిశీలించడం జరిగింది. జిల్లా విద్యాధికారి యాదయ్య మాట్లాడుతూ పరిశీలించిన అంశాలపై నివేదిక రూపొందించి జిల్లా కలెక్టర్ గారికి అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. వారి వెంట తాండూరు మండల విద్యాధికారి శ్రీ మల్లేశం, సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ మంజుల, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ ముట్టడించినందుకు అరెస్టు

**రామగుండం యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 19:** ఎస్సీ వర్గీకరణ ఏ బి సి డి కి వ్యతిరేకంగా అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించినందుకు మాలెం మధు అరెస్ట్.స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని జాతీయమాల మహానాడు రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు మాలెం మధు నిన్న ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణమాలల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరును తప్పుపడుతూ తెలంగాణ అన్ని మాల సంఘాలు అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడం జరిగింది.ఈ సందర్భంగారామగుండం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున మాల యువతి యువకులు ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని నిన్న ప్రెస్ మీట్ పెట్టి మాలెం మధు పిలుపునివ్వడం జరిగింది.ఈ సందర్భంగా వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి ఆదేశాల మేరకు ప్రివెంటివ్ అరెస్ట్ చేసినవారు మాలెం మధు టౌన్ అధ్యక్షులు పిట్టల వెంకటి రామగుండం కన్వీనర్ మద్దెల శ్రీనివాశ్రీనివాస్ కడమండ శ్రీహరి దేవి లక్ష్మీనరసయ్య నారాయణ తదితరులు ఉన్నారు .

79 తర్వాత దాదాపు 45 సంవత్సరాల తర్వాత ఇలా జరగడం భారత అభిమానులకు నిరాశకు గురి చేసింది. నిజానికి ఈ ఏడాది భారత్ అసలు వన్డేలు ఎక్కువగా ఆడలేదు. కేవలం ఒక్క జట్టుతో అది మూడు మ్యాచ్ ల వన్డే సిరీస్ మాత్రమే ఆడింది. ఈ ఏడాది సెకండ్ హాఫ్ లో లంక పర్యటనకు వెళ్లిన భారత్ అక్కడ మూడేసి టీ20ల, వన్డేల సిరీస్ ను ఆడింది. అయితే టీ20 సిరీస్ ని కంఫర్టబుల్ గా గెలుచుకున్న భారత్ , వన్డేలలో మాత్రం తేలిపోయింది. కోచ్ గా గౌతం గంభీర్ కిదే తొలి వన్డే సిరిస్ అసైన్మెంట్. కొలంబోలో జరిగిన మ్యాచ్ ను భారత్ టై చేసుకుంది. ఒక దశలో 14 బంతుల్లో 1 పరుగు చేస్తే గెలుస్తుందనే స్థితిలో ఆలౌట్ అయ్యింది. దీంతో మ్యాచ్ టై అయిపోయింది. ఆ తర్వాత రెండు వన్డేల్లోనూ భారత్ తేలిపోయింది. కోచ్ సనత్ జయసూర్య సారథ్యంలో సొంతగడ్డ అనుకూలతను బాగా వంటబట్టించుకున్న లంక.. భారత్ ను మట్టికరిపించి సిరీస్ ను కైవసం చేసుకుంది. రెండో వన్డేలో 32 పరుగులతో ఓడిన టీమిండియా.. మూడో వన్డేలోనైతే 110 పరుగులతో ఘోరంగా ఓడిపోయింది. దీంతో 1997 తర్వాత లంక చేతిలో వన్డే సిరీస్ కోల్పోయిన బ్యాడ్ నేమ్ మూటగట్టుకుంది. సొంతగడ్డపై టెస్టు సిరీస్ కోల్పోకుండా రికార్డు మెయింటేన్ చేసిన భారత్ జోరుకు ఈ ఏడాదే కళ్లెం పడింది. అండర్ డాగ్స్ గా బరిలోకి దిగిన కివీస్.. మూడు మ్యాచ్ ల టెస్టు సిరీస్ ను 3-0తో కైవసం చేసుకుంది. దాదాపు 12 సంవత్సరాల తర్వాత సొంతగడ్డపై భారత్.. టెస్టు సిరీస్ ఓడిపోయింది. ఇది కూడా భారత అభిమానులను కలిచి వేసింది. అయితే టీ20లో మాత్రం అద్భుతాలు చేసింది. 2007 తర్వాత టీ20 ప్రపంచకప్పు భారత్ సాధించింది. దాదాపు 17 సంవత్సరాల తర్వాత కప్పును సాధించి, ఈ కప్పును గెలుపొందిన రెండో జట్టుగా వెస్టిండీస్, ఇంగ్లాండ్ సరసన చేరింది. అయతే టీ20ల నుంచి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించి ఫ్యాన్స్ కు షాకిచ్చారు. ఏదేమైనా 2024 క్రికెట్లో భారత అభిమానులకు ఉగాది పచ్చడిలా తీపి, చేదు కలయికగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు.



# టీమిండియా బ్యాక్ బోన్ అశ్విన్

## -అశ్విన్ అంకితభావంగల క్రికెటర్
## -సుదీర్ఘ సీజన్‌లో అశ్విన్ స్వదేశంలో అద్భుత ఫామ్



టీమిండియా దశాబ్దాల పాటు క్రికెట్ ను శాసించిందంటే దానికి ప్రధాన కారణం స్పిన్ బౌలింగ్. బిషన్ సింగ్ బేడీ, దిలీప్ జోషీ, శివరామకృష్ణన్, అనిల్ కుంబ్లే, హర్భజన్ వంటి దిగ్గజ భారత స్పిన్నర్ల వారసత్వాన్న కొనసాగించే బాధ్యత రవిచంద్రన్ అశ్విన్ పై పడింది. భారత జట్టు వెన్నుముకగా నిలిచి ఎన్నో చిరస్మరణీయ విజయాల్లో అశ్విన్ కీలక పాత్ర పోషించాడు. అశ్విన్ 106 టెస్టులు, 116 వన్డేలు, 65 %ు%20లు ఆడారు. టెస్టుల్లో 537, వన్డేల్లో 156, %ు%20లో 72 వికెట్లు తీశారు. అశ్విన్ 2010లో శ్రీలంకపై వన్డేల్లో, 2011లో వెస్టిండీస్ తో టెస్టుల్లో అరంగ్రేటం చేశారు. ఆడిలైడ్ లో అశ్విన్ తన చివరి టెస్టు మ్యాచ్ ఆడారు. టెస్టుల్లో 6 సెంచరీలు,14 హాఫ్ సెంచరీలతో 3503 పరుగులు చేశారు. ఆల్ రౌండర్ గా జట్టు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ప్రతీసారి అశ్విన్ జట్టు కోసం వంద శాతం కష్టపడేవాడు. 2021లో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా... ఆస్ట్రేలియాతో భారత్ తలపడింది. ఆ మ్యాచులో అయిదురోజు టీమిండియా గెలవాలంటో 407 పరుగులు చేయాలి. అది చాలా కష్టం. డ్రా చేయాలన్నా టీమిండియాకు తలకు మించిన భారమే. అయితే టీమిండియా అద్భుతంగా పోరాడింది. ఆసీస్ జట్టు విజయానికి అడ్డుకట్ట వేసింది. ఈ మ్యాచ్ ఓడిపోవడం ఖాయమని అంతా అనుకున్న వేళ.. విపరీతమైన వెన్ను నొప్పిలోనూ అశ్విన్ అద్భుత పోరాటంతో భారత జట్టును ఓడిపోకుండా కాపాడాడు. అశ్విన్ విపరీతమైన నొప్పితో పడుకున్నాడని.. ఉదయం లేచి కనీసం నిటారుగా కూడా నిలపడలేకపోయాడని.. అలాంటిది ఆట అంత అద్భుతంగా ఎలా ఆడగలిగాడో తనకు అర్థం కాలేదని ఆశ్విన్ భార్య చెప్పడం.. అశ్విన్ కు క్రికెట్ అంటే ఎంత ఇష్టమో చెప్తుంది. కనీసం కిందకు వంగి షూ లేసులు కూడా కట్టుకోలేకపోయిన అశ్విన్ అ మ్యాచులో సుదీర్ఘ ఇన్నింగ్స్ ఆడి మ్యాచ్ ను డ్రా చేశాడు. ఇలాంటి ఎన్నో ఇన్నింగ్సులను అశ్విన్ ఆడాడు. జట్టు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ప్రతీసారి వంద శాతం ప్రదర్శన ఇచ్చాడు. ఎన్నో రికార్డులను పాదాక్రాంతం చేశాడు. తాను ఎందుకు ప్రత్యేకమైన ఆటగాడినో ప్రతీసారి చాటి చెప్పాడు. ఒక మ్యాచులో విఫలమై తనపై తీవ్ర విమర్శలు వచ్చినా... తర్వాతి మ్యాచులో బంతితోనే దానికి సమాధానం చెప్పేవాడు. అందుకే అశ్విన్.. ఓ క్రికెట్ లెజెండ్.అశ్విన్ తన కెరీర్ లో 268 మంది లెఫ్ట్ హ్యాండర్లను అవుట్ చేశాడు. లెఫ్టాండర్లు క్రీజులో ఉంటే అశ్విన్ ఇక ఆగడు. బంతిని గింగరాలు తిప్పుతూ.. వికెట్లను గిరాటేస్తూ పెవిలియన్ కు పంపుతాడు. 2011/12లో వెస్టిండీస్‌తో జరిగిన అరంగేట్ర సిరీస్‌లో 22 వికెట్లు తీయడం ద్వారా అశ్విన్ తన కెరీర్‌లో అద్భుతంగా ఆరంభించాడు. 2015 నుంచి 2021 సీజన్ మధ్య, అతను ఆసియాలో 20.88, ఇంగ్లాండ్‌లో 27.00, ఆస్ట్రేలియాలో 27.50, వెస్టిండీస్‌లో 23.17 సగటుతో వికెట్లను తీశాడు. ఆ సమయంలో మరే బౌలర్ ఈ సగటుతో వికెట్లను తీయలేదు. 2016/17 సుదీర్ఘ సీజన్‌లో అశ్విన్ స్వదేశంలో అద్భుత ఫామ్ తో చెలరేగిపోయాడు. కేవలం నాలుగు సిరీసుల్లో 13 టెస్టు మ్యాచులు ఆడి 82 వికెట్లు సాధించాడు - టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒకే సీజన్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఈ 13 టెస్టుల్లో 4430 డెలివరీలు వేశాడు. వీటిలో భారత్ 10 టెస్టుల్లో భారత్ గెలిచింది. అశ్విన్ టీమిండియాకు ఎంత కీలకమైన ఆటగాడో చెప్పేందుకు ఇంతకంటే ఎక్కువ గణాంకాలు అవసరం లేదు. అశ్విన్ 537 టెస్ట్ వికెట్లలో 383 స్వదేశంలోనే వచ్చాయి. మురళీధరన్ (493), జేమ్స్ ఆండర్సన్ (438), స్టువర్ట్ బ్రోడ్ (398) తర్వాత స్వదేశంలో ఎక్కువ వికెట్లు తీసిన నాలుగో బౌలర్ గా అశ్విన్ నిలిచాడు.

# పృథ్వీ షా చేసే హార్డ్ వర్క్‌పై పునరాగమనం ఆధారపడి ఉంది

ఫిట్‌నెస్ లేకపోవడంతోనే పృథ్వీ షాను విజయ్ హజారే ట్రోఫీకి ఎంపిక చేయలేదని ముంబై క్రికెట్ అసోసియేషన్(ఎంసీఏ) అధికారి ఒకరు స్పష్టం చేశారు. పృథ్వీ షా ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టాలని సూచించారు. విజయ్ హజారే ట్రోఫీ కోసం ఎంపిక చేసిన ముంబై జట్టులో పృథ్వీ షాకు చోటు దక్కని విషయం తెలిసిందే. ఇటీవలే ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబైకి ప్రాతినిధ్యం వహించిన పృథ్వీ షా ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. అండర్ 19 ప్రపంచకప్ విజయంతో భారత క్రికెట్‌లోకి తారా జువ్వలా దూసుకొచ్చిన పృథ్వీ షా అంతే వేగంగా జట్టుకు దూరమయ్యాడు. గాయాలు, చెడు స్నేహం, క్రమశిక్షణరాహిత్యం అతని కెరీర్‌ను దెబ్బతీసాయి. చివరకు ఐపీఎల్‌లో కూడా అన్‌సోల్డ్‌గా నిలిచాడు. రంజీ ట్రోఫీ మధ్యలోనే క్రమశిక్షణా రాహిత్యంతో ముంబై జట్టులో చోటు కోల్పోయాడు. ఇది అతనిపై తీవ్ర ప్రభావం చూపించింది. 6 ఏళ్ల పాటు అంటిపెట్టుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ ఐపీఎల్ 2025 మెగా వేలంలో వదిలేయగా.. ఒక్క ఫ్రాంచైజీ కూడా పృథ్వీ షాను తీసుకునేందుకు ఆసక్తి చూపలేదు. రూ. 75 లక్షల కనీస ధరకు కొనుగోలు చేయలేదు. ఫిట్‌నెస్, క్రమశిక్షణారాహిత్యంతో పక్కకుపెట్టేసాయి. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీతో మళ్లీ ముంబై జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన పృథ్వీ షా మళ్లీ పూర్వవైభవం అందుకుంటాడని అంతా అనుకున్నారు. కానీ విజయ్ హజారే ట్రోఫీకి ఎంపిక చేసిన జట్టులోనే పృథ్వీ షా చోటు దక్కించుకోలేకపోయాడు. తనను ఎంపిక చేయకపోవడంపై పృథ్వీ షా తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. తాను ఇంకేం చేయాలని ఆవేదన వ్యక్తం చేశాడు. దేవుడా చెప్పు.. నేను ఇంకేం చేయాలి. 65 ఇన్నింగ్స్‌లు.. 3399 పరుగులు.. 55.7 సగటు.. స్ట్రైక్‌రేట్ 126 నమోదు చేసినా.. నా ఎంపికకు ఇవి సరిపోలేదు. అయినా నీ(దేవుడి)పై నా నమ్మకం సడలదు. ప్రజలు కూడా నన్ను విశ్వసిస్తారని ఆశిస్తున్నా. ఎందుకంటే నేను ఖచ్చితంగా పునరాగమనం చేస్తాను. ఓం సాయిరామ్' అని ఇన్‌స్టా స్టోరీలో పృథ్వీ షా పేర్కొన్నాడు.



ఆస్ట్రేలియన్ మీడియాతో భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గొడవ పడ్డాడు. మెల్ బర్న్ ఎయిర్‌పోర్టులో ఈ ఘటన చోటు చేసుకుంది. ఒక్కసారిగా విలేకరులపై కోపానికి వచ్చిన కోహ్లీ.. తర్వాత జరిగింది తెలుసుకుని కూలయ్యాడు. నిజానికి బ్రిస్బేన్‌లో మూడో టెస్టు జరిగిన తర్వాత టీమిండియా నాలుగో టెస్టు వేదికైన మెల్ బోర్న్‌లోని ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్‌ను అప్పటికే ఆసీస్ మీడియా ఇంటర్వ్యూ చేస్తోంది. ఎప్పుడైతే కోహ్లీ తన కుటుంబంతో ఎయిర్‌పోర్టులోకి వచ్చాడో ఆసీస్ మీడియా ఫోకస్ అంతా కోహ్లీ ఫ్యామిలీపైకి షిఫ్టయ్యింది. ఇది గమనించిన కోహ్లీ.. మీడియా పర్సన్ వద్దకొచ్చి మాటల యుద్ధానికి దిగాడు. స్టార్ క్రికెటర్ అయిన కారణంగా ఇప్పటికే భారత్‌తో సహా కొన్ని దేశాల్లో కోహ్లీ ప్రైవసీ అన్నది లేకుండా పోతోంది. చాలాచోట్ల తను ఎంటరైన వెంటనే కెమేరాలను క్లిక్ మనిపిస్తూ గుమిగూడటం సహజంగా మారింది. దీంతో తన కుటుంబ సభ్యులు ముఖ్యంగా తన పిల్లలైన వామిక, అకాయ్‌లకు ప్రైవసీ కల్పించాలనే ఉద్దేశంతో వాళ్ల ఫొటోలు బయటకు రాకుండా కోహ్లీ జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. వాళ్లతో ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్నప్పటికీ, ఫేసులను కవర్ చేస్తూ కేర్ తీసుకుంటున్నాడు. అయితే ఎన్నిసార్లు జాగ్రత్త వహించినా, తన అనుమతి లేకుండా పిల్లల ఫొటోలు మీడియాలో తీసుకోవడంపై కోహ్లీకి అభ్యంతరం ఉంది. ఈ నేపథ్యంలో మెల్ బోర్న్ ఎయిర్‌పోర్టులో మీడియాపై కోహ్లీ గుస్సాకి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే మీడియా దగ్గరున్న ఫుటేజీని పరిశీలించిన తర్వాత కోహ్లీ కూలయ్యాడని తెలుస్తోంది. అయితే ఈ ఘటనలో మీడియా తన పిల్లల ఫొటోలు తీసుకోలేదని కోహ్లీ.. ఫుటేజీని పరిశీలించిన తర్వాత నిర్ణయానికొచ్చాడు. ఆ తర్వాత అక్కడున్న మీడియా వాళ్లకు షేక్ హ్యాండిచ్చి వివాదానికి ముగింపు పలికాడు. ప్రస్తుతం ఈ వివాదం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. వివాదానికి సంబంధించిన ఫుటేజీని సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మరోవైపు ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో కోహ్లీ అంతంతమాత్రంగానే రాణిస్తున్నాడు. ఇప్పటివరకు మూడు టెస్టులాడిన ఈ వెటరన్.. ఐదు ఇన్నింగ్స్‌లో ఒక్క సెంచరీ మాత్రమే సాధించగా, మిగతా నాలుగు ఇన్నింగ్స్‌లో విఫలమయ్యాడు. అంతకుముందు కూడా కివీస్ సిరిస్‌లో తేలిపోయాడు. దీంతో మిగతా రెండు టెస్టుల్లో సత్తా చాటాలనే ఒత్తిడి కోహ్లీపై ఉంది. ముఖ్యంగా తనను ఇబ్బంది పెడుతున్న ఆఫ్ స్టంప్ బలహీనతను అధిగమనించాలని మాజీలు కూడా కోహ్లీకి సూచిస్తున్నారు. ఇక నాలుగో టెస్టుకు దాదాపు వారం రోజుల గ్యాప్ వచ్చిన క్రమంలో మరింత బాగా ఫోకస్ పెంచి సత్తా చాటాలని కోహ్లీ భావిస్తున్నాడు. ఐదు టెస్టుల బోర్డర్ - గావస్కర్ ట్రోఫీ సిరీస్‌లో తొలి మ్యాచ్‌ను 295 పరుగులతో భారత్ కైవసం చేసుకోగా, రెండోటెస్టును పది వికెట్లతో ఆసీస్ నెగ్గింది. వర్షం కారణంగా మూడో టెస్టు డ్రాగా ముగిసింది. దీంతో సిరీస్‌లో 1-1తో ఇరుజట్లు సమంగా ఉన్నాయి. ఈనెల 26 నుంచి మెల్ బోర్న్‌లో నాలుగోదైన బాక్సింగ్ డే టెస్టు జరుగుతుంది.

# గంభీర్ వల్లే అశ్విన్ రిటైర్మెంట్..?

## వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకొచ్చి అశ్విన్‌కు చెక్
## సోషల్ మీడియా వేదికగా జోరుగా చర్చ






టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆకస్మాత్తుగా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో గబ్బా వేదికగా జరిగిన మూడో టెస్ట్ అనంతరం అశ్విన్ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెల్లడించాడు.కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న అశ్విన్.. అన్ని ఫార్మాట్లకు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. సిరీస్ మధ్యలోనే అశ్విన్ ఇలా రిటైర్మెంట్ ప్రకటించడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. అంతేకాకుండా అనేక సందేహాలకు దారి తీసింది. అసలు ఇంత సడెన్‌గా అశ్విన్ రిటైర్మెంట్ తీసుకోవడానికి గల కారణాలు ఏంటని సోషల్ మీడియా వేదికగా జోరుగా చర్చ జరుగుతోంది. టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టడంతోనే అశ్విన్ కెరీర్‌కు ఎండ్ కార్డ్ పడిందనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకొచ్చి గంభీర్.. అశ్విన్‌కు చెక్ పెట్టాడని, మిగిలిన సీనియర్ ఆటగాళ్లు కూడా అశ్విన్ బాటలో నడిచే సమయం ఎంతో దూరంలో లేదని కొందరు నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో అశ్విన్ తడబడగా.. గంభీర్ సడన్‌గా వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకొచ్చాడు. అతను వచ్చిన అవకాశాలను అద్భుతంగా అందిపుచ్చుకున్నాడు. మరోవైపు వాషింగ్టన్ సుందర్‌కు బ్యాటింగ్ సామర్థ్యం కూడా ఉండటంతో అశ్విన్ వెనకబడిపోయాడు. పెర్త్ టెస్ట్ వేదికగా అశ్విన్, జడేజాలను కాదని సుందర్‌కు అవకాశం ఇచ్చారు. తద్వారా అశ్విన్ స్థానాన్ని సుందర్ భర్తీ చేయగలడనే సంకేతాన్ని టీమిండియా మేనేజ్‌మెంట్ ఇచ్చింది. పింక్ బాల్ టెస్ట్‌లో అశ్విన్‌కు అవకాశం కల్పించినా.. స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు. మూడో టెస్ట్‌లో అతని స్థానంలో వచ్చిన జడేజా అద్భుతంగా బ్యాటింగ్ చేసి టీమిండియాకు ఓటమి తప్పించాడు. ఈ ప్రదర్శనతో చివరి రెండు టెస్ట్‌ల్లో జడేజాను పక్కనపెట్టలేని పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా ఇప్పట్లో స్వదేశంలో టెస్ట్ సిరీస్‌లు లేవు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీతోనే డబ్ల్యూటీసీ 2023-2025లో భారత మ్యాచ్‌లు ముగుస్తాయి. వచ్చే డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్.. ఇంగ్లండ్ పర్యటనతో ప్రారంభం కానుంది. అప్పటి వరకు భారత జట్టుకు దూరంగా ఉండి మళ్లీ ఎంపికవ్వలేని పరిస్థితి తెచ్చుకోవడం కంటే జట్టులో ఉన్నప్పుడే రిటైర్మెంట్ ప్రకటించడం ఉత్తమమని అశ్విన్ భావించినట్లు అర్థమవుతోంది




## కాబోయే భర్త గురించి నిజాలు బయటపెట్టిన అమృత అయ్యర్





ఈ మధ్య కాలంలో సౌత్ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు పొందిన నటి.మొదట్లో సైడ్ క్యారెక్టర్లతో కెరీర్ ప్రారంభించిన ఈ భామ, ఇప్పుడు కథానాయికగా చక్కగా రాణిస్తోంది.బాక్స్ ఆఫీస్ వద్ద వరుస విజయాలతో దూసుకుపోతున్న అమృతా, తన కెరీర్‌కు సరైన బ్రేక్ కోసం ఎదురు చూస్తోంది.ఈ మధ్య తన వ్యక్తిగత జీవితం, ముఖ్యంగా పెళ్లి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది.టాలీవుడ్‌లో అమృత అయ్యర్ పేరు పరిచయం అక్కర్లేని స్థాయికి చేరుకుంది. ఆమె హనుమాన్ సినిమాలో నటించి మంచి క్రేజ్ సంపాదించింది. ఆ సినిమా బ్లాక్‌బస్టర్ కావడంతో అమృతా వరుస ఆఫర్లతో బిజీగా మారింది.తెలుగులోనే కాకుండా తమిళంలో కూడా సినిమాలు చేస్తూ దక్షిణాది ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది.ప్రస్తుతం అమృతా, అల్లరి నరేశ్ హీరోగా వస్తున్న బచ్చలమల్లి సినిమాలో కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమా డిసెంబర్ 20న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.సినిమా ప్రమోషన్లలో భాగంగా ఇటీవల అమృతా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఆ సందర్భంగా తన పెళ్లి గురించి ఆసక్తికర వివరాలు పంచుకుంది. "వచ్చే ఏడాది నేను ఖచ్చితంగా పెళ్లి చేసుకుంటా," అంటూ అమృతా చెప్పింది. అయితే, ఈ మాటలతో పాటు తను చెప్పిన కొన్ని వ్యాఖ్యలు మరింత చర్చనీయాంశమయ్యాయి."ఇండస్ట్రీకి చెందిన అబ్బాయిని అస్సలు పెళ్లి చేసుకోను. సినీరంగానికి సంబంధించిన వ్యక్తితో సంబంధం పెట్టుకోవడం అసలే ఇష్టం లేదు. నా జీవిత భాగస్వామి పూర్తిగా వేరే రంగానికి చెందిన వ్యక్తి కావాలి," అంటూ క్లారిటీ ఇచ్చింది.పెళ్లి గురించి తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, "ఇద్దరూ ఒకే ఫీల్డ్‌కు చెందినవాళ్లైతే వివాహానంతరం కొన్ని సమస్యలు రావచ్చు. అందుకే ఇండస్ట్రీకి సంబంధించిన అబ్బాయిని పెళ్లి చేసుకోవడం వద్దనుకుంటున్నాను. వేరే ఫీల్డ్‌కు చెందినవాడైతే మనం అన్ని విషయాలు కుండబద్దలు కొట్టినట్టు షేర్ చేసుకోవచ్చు," అంటూ అమృత తన ఆలోచనలను వివరించింది. తన ధైర్యం, స్పష్టతతో అమృత చేసిన ఈ వ్యాఖ్యలు నెటిజన్లను ఆకర్షించాయి.

## మహేశ్‌బాబు, రాజమౌళి సినిమా జనవరిలో షురూ





మహేశ్‌బాబు, రాజమౌళి సినిమా అప్‌డేట్ కోసం దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులంతా ఆతృతతో ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుంది? అనే విషయంపై ఇప్పటివరకూ రకరకాల వార్తలొచ్చాయి. అయితే.. వాటిలో నిజానిజాలు వెతుక్కోవాల్సిన పరిస్థితి. తాజాగా ఈ సినిమా షూటింగ్ ప్రారంభానికి సంబంధించి విశ్వసనీయ సమాచారం అందింది. సంక్రాంతి తర్వాత ఈ సినిమా షూటింగ్‌కు రాజమౌళి కొబ్బరికాయ కొట్టనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ కూడా పూర్తయ్యాయని తెలిసింది. హైదరాబాద్ రామోజీ ఫిల్మ్‌సిటీతోపాటు, నగర శివార్లలో కొన్ని భారీ సెట్లను కూడా రూపొందించారు. తొలి షెడ్యూల్ వాటిలోనే జరుగుతుందట. సంక్రాంతి తర్వాత షూటింగ్ మొదలుపెట్టి, ఏప్రిల్ వరకూ చిత్రీకరణ జరపుతారని సమాచారం. తర్వాతి షెడ్యూల్ విదేశాలలో ఉంటుందట. ఈ సినిమా అధికారిక ప్రకటనకు సంబంధించిన గ్లింప్స్ ఇప్పటికే సిద్ధమైందని, త్వరలో ఇతర నటీనటుల్ని కూడా పరిచయం చేసే అవకాశం ఉందని చిత్రబృందం చెబుతున్నది. అనవాయితీ ప్రకారం త్వరలోనే ఓ ప్రెస్‌మీట్‌ను కూడా రాజమౌళి పెట్టనున్నారట. వెయ్యికోట్ల బడ్జెట్‌తో రెండు భాగాలుగా ఈ సినిమాను నిర్మాత కె.ఎల్.నారాయణ నిర్మిస్తున్నారు.

## కీర్తిసురేశ దంపతులతో విజయ్..



నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి కీర్తిసురేశ్ ఇటీవలే ఆంథోని తటిల్‌తో వివాహబంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే.ఆంథోని తటిల్ హిందూ సంప్రదాయ పద్ధతిలో కీర్తిసురేశ్ మెడలో మూడు ముళ్లు వేశాడు. ఆ తర్వాత క్రిస్టియన్ సంప్రదాయంలో కూడా వెడ్డింగ్ చేసుకున్నారు.కొత్త జీవితంలోకి అడుగుపెట్టిన కీర్తిసురేశ్ దంపతులకు ఇండస్ట్రీ ప్రముఖులు, స్నేహితులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. తాజాగా స్టార్ హీరో నవ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఫొటోలతోపాటు వెడ్డింగ్ గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతోంది. సంప్రదాయ వస్త్రధారణలో వధూవరులిద్దరు కలర్‌ఫుల్‌గా మెరిసిపోతున్న ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ.. చ%ఖీశీతీష్ట్రమాశీజవమాటచీఎనెవ%తో ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. బాలీవుడ్ నటుడు వరుణ్ ధవన్‌తో కలిసి కీర్తిసురేశ్ నటిస్తోన్న బేబిజాన్ సినిమా డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. కీర్తిసురేశ్‌కు ఇది హిందీలో తొలి సినిమా.

## లైఫ్ పార్ట్‌నర్‌పై రష్మిక కామెంట్స్..



తన జీవితానికి సంబంధించి ప్రేమ, గౌరవం, భాగస్వామ్యం గురించి రష్మిక మందన్న తాజాగా చేసిన వ్యాఖ్యలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. జీవితంలో ఎదురయ్యే కష్టాల సమయంలో ఒకరిపై ఒకరికి గౌరవం ఉండాలని రష్మిక చెప్పింది. సంబంధంలో శ్రద్ధ, బాధ్యత, మంచి మనసు ఉంటే, జీవితాన్ని ఆనందంగా గడపవచ్చని ఆమె అభిప్రాయపడింది. రష్మిక మాట్లాడుతూ, "జీవితంలో ప్రతి వ్యక్తికీ ఒక తోడు అవసరం.ప్రేమలో ఉండటం అంటే భాగస్వామిని కలిగి ఉండడమే. ఒడిదుడుకుల సమయంలో మనకు సపోర్ట్ చేసే వ్యక్తి ఉంటే జీవితానికి నిజమైన అర్థం లభిస్తుంది" అంటూ తన భావాలను వ్యక్తం చేసింది.ప్రేమకు గౌరవం, నమ్మకం అవసరం అని రష్మిక వెల్లడించింది. ప్రేమ అనేది కేవలం ఒక భావన మాత్రమే కాదు, అది జీవితాన్ని మెరుగుపరిచే బలమైన సంబంధం అని ఆమె పేర్కొంది. సంబంధాల్లో సపోర్ట్ చేసే వ్యక్తుల పాత్ర ఎంతో ముఖ్యమని, అది జీవితాన్ని ప్రభావితం చేస్తుందని ఆమె చెప్పారు. ప్రస్తుతం రష్మిక వరుస సినిమాలతో తెలుగు సినిమా ప్రేక్షకులను అలరిస్తోంది.ఇటీవల ఆమె నటించిన 'పుష్ప 2: ది రూల్' బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమా అన్ని ప్రాంతాల్లో భారీ కలెక్షన్లు సాధిస్తూ, రూ.1500 కోట్ల మార్క్‌కు చేరువవుతోంది. అల్లు అర్జున్, రష్మిక జోడీ మరోసారి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది.రష్మిక ప్రధాన పాత్రలో నటించిన 'ది గర్ల్ ఫ్రెండ్' టీజర్ ఇటీవల విడుదలైంది.ఈ టీజర్‌కు విజయ్ దేవరకొండ వాయిస్ ఓవర్ అందించడం మరో ఆకర్షణగా నిలిచింది.రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఒక విభిన్నమైన లేడీ ఓరియెంటెడ్ ప్రేమ కథగా రూపొందుతోంది.టీజర్ చూసిన ప్రేక్షకులు ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. రష్మిక తక్కువ సమయంలో తెలుగు సినిమా పరిశ్రమలో అగ్రనటిగా ఎదిగింది. ఆమె నటన, వినయంతో అభిమానుల మనసు దోచుకుంది.

## చంద్రహాస్‌కు వివి వినాయక్ సపోర్ట్.. బరాబర్ ప్రేమిస్తా టీజర్ లాంచ్



రామ్ నగర్ బన్నీ సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు పాపులర్ టీవీ యాక్టర్ ప్రభాకర్ కుమారుడు చంద్రహాస్. కాగా ఇప్పుడు రెండో సినిమాతో ప్రేక్షకుల రాబోతున్నాడు. చంద్రహాస్ నటిస్తోన్న కొత్త సినిమా బరాబర్ ప్రేమిస్తా. సంపత్ రుద్ర దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ లాంచ్ చేశాడు. తెలంగాణలోని రుద్రారం అనే విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో సినిమా ఉండబోతుందని టీజర్ ద్వారా హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. పరస్పరం గొడవలు పడే ఊరిలో ప్రేమ, యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో సాగే లవ్‌స్టోరీని చూపించబోతున్నట్టు టీజర్ చెబుతోంది. ఈ చిత్రంలో మిస్ ఇండియా ఫైనలిస్ట్ మేఘనా ముఖర్జీ హీరోయిన్‌గా నటిస్తుండగా.. అర్జున్ మహి, మురళీధర్ గౌడ్, లక్ష్మణ్ మీసాల, మధునందన్, అభయ్ నవీన్, ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాకర్ల సత్యనారాయణ సమర్పణలో సిసి క్రియేషన్స్, ఏవీఆర్ మూవీ వండర్స్ బ్యానర్లపై గెడా చందు, గాయత్రి చిన్ని, ఏవీఆర్ నిర్మిస్తున్నారు.

## గెట్ రెడీ అంటోన్న శంకర్.. థియేటర్లలోనే కమల్‌హాసన్ ఇండియన్ 3



కమల్‌హాసన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ భారతీయుడు. శంకర్ దర్శకత్వంలో పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ ఫ్రాంఛైజీలో ఇప్పటికే ఇండియన్ కూడా వచ్చిందని తెలిసిందే. ఈ ఏడాది జులై 12న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకుల అంచనాలు అందుకోలేకపోయింది. వాయిదాల మీద వాయిదాలు పడి విడుదలైన సీక్వెల్ నిర్మాతలకు నష్టాలనే మిగిల్చడంతో ఇక మూడో పార్ట్ ఇండియన్ 3ని థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీలో విడుదల కానుందంటూ ఇప్పటికే నెట్టింట వార్తలు రౌండప్ చేస్తున్నాయి. ఇండియన్ 2 అలాంటి నెగెటివ్ రివ్యూస్ వస్తాయని అస్సలు ఊహించలేదు. సరేనంటూ ముందుకెళ్లాను. నేను నా వర్క్‌ను నమ్ముతా. అదేంటో గేమ్ ఛేంజర్, ఇండియన్ 3 సినిమాలే చెబుతాయి. ఈ రెండు సినిమాలు తప్పకుండా థియేటర్లలో ఎంజాయ్ చేసే విధంగా ఉంటాయని ధీమా వ్యక్తం చేశాడు. అంతేకాదు ఇండియన్ 3 థియేటర్లలో విడుదల కానుందని క్లారిటీ ఇచ్చేశాడు. దీంతో కమల్ హాసన్ అభిమానులు ఎక్జయిటింగ్‌కు లోనవుతున్నారు. తాజా టాక్ ప్రకారం గేమ్ ఛేంజర్ విడుదలైన తర్వాత ఇండియన్ 3 ప్రమోషన్స్ కూడా షురూ చేయబోతుందట శంకర్ టీం. అంతేకాదు ట్రైలర్ కూడా త్వరలోనే థియేటర్లలో సందడి చేయబోతుందని ఇన్‌సైడ్ టాక్. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేసేలా ట్రైలర్ ఉండబోతుందట. ఇంకేంటి మరి తక్కువ టైంలోనే శంకర్ అభిమానుల కోసం రెండు సినిమాలు రాబోతున్నాయన్న మాట.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.